VISALAANDHRA VIJAYAWADA Phone No 276

4 పేజీలు ఒక అణా రిజిష్టరు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ శనివారం ఆగస్టు 18, 1956 ★ సంచిక 125

లంక-జెకోస్లోవేకియా ఆర్థిక సహకార ఒడంబడిక

కొలంబో, ఆగస్టు 17

లంక, జెకోస్లోవేకియా ప్రభుత్వాలకు ఆర్థిక సహకార ఒడంబడిక కుదరింది. ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

పశ్చిమ జర్మనీలో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

కార్ల్స్‌రూహే ఆగస్టు 17

పశ్చిమజర్మనీ సుప్రీంకోర్టు కమ్యూనిస్టుపార్టీ రాజ్యాంగవిరుద్ధం కాదని నిషేధించింది. పార్టీఆస్తిని స్వాధీన పరచుకోవాలని తీర్పునివ్వడానికి నిరాకరించింది. పార్టీ అనుబంధ సంస్థ లన్నిటిని నిషేధించింది.

బ్రిటిష్, ఫ్రెంచికుట్రలకు నిరసనగా ఈజిప్టులో 3 లక్షలమంది సమ్మె

ఈజిప్టుకు అండగా అన్ని అరబ్ దేశాలలోను సార్వజనీన సమ్మెలు : బ్రహ్మాండమైన ప్రదర్శనలు

పశ్చిమ రాజ్యాల వైఖరిని ఖండిస్తూ నినాదాలు

కైరో, ఆగస్టు 16

నేడు లండన్‌లో ప్రారంభమవుతున్న సూయజ్ సమావేశానికి నిరసన సూచకంగా అరబ్ దేశాలన్నింటా ఈజిప్టులో సార్వజనీన సమ్మెలు జయప్రదంగా జరిగాయి. ఈవేళ సిరియా, లెబనాన్, జోర్డాన్, ఇరాక్ మున్నగు అరబ్ దేశాల ప్రజలు ముక్తకంఠంతో ఈజిప్టు ప్రభుత్వాన్ని బలపర్చుతూ బ్రహ్మాండమైన ప్రదర్శనలు చేశారు.

ఈజిప్టులోని పారిశ్రామిక, వాణిజ్య జీవనం నేడు పూర్తిగా స్థంభించిపోయింది. రైళ్ళు రాకపోకలన్నీ పూర్తిగా ఆగిపోయాయి. చివరకు నీటిమోటార్లుకూడా మూసివేయబడ్డాయి. మొత్తం 8 లక్షలమంది సమ్మెలో పాల్గొన్నారు.

పోర్టుసయీద్, ఇస్మాలియా, అలెగ్జాండ్రియా, సూయజ్ తదితర పట్టణాలలో నేడు ట్రాములు, బస్సులు అసలు నడవనే లేదు.

కైరో విమానాశ్రయంలో నేడు విమానాలు దిగటంగాని, ఎగరటంగాని జరగలేదు.

జోర్డాన్‌లో సార్వజనీన సమ్మె

సూయజ్ సమస్య విషయంలో ఈజిప్టుపట్ల సానుభూతిని వ్యక్తం చేసేందుకు సార్వజనీన సమ్మెచేయబడిన జోర్డాన్ ప్రభుత్వం ప్రజలందరికి విజ్ఞప్తిచేసింది.

అమ్మాన్‌లోని పాఠశాలలు, బ్యాంకులు, హోటళ్లు అన్నీ నేడు మూసివేయబడ్డాయి. డాక్టర్లు, ప్రభుత్వోద్యోగులుకూడా సమ్మెలో పాల్గొన్నారు.

నగర వీధులలో ప్రదర్శకులు పూరేగుతూ పశ్చిమ రాజ్యాలకు వ్యతిరేకంగా నినాదాలిచ్చారు.

పశ్చిమ రాజ్యాలకుగల ఈజిప్టుపై జేయిచేసుకుంటే అరబ్ రాజ్యాలన్నీ కలిసి ఒక్క జోట్టు నూ కెక్కా దా పశ్చిమరాజ్యాలకు దక్కకుండాచేయాలని ఉద్బోధిస్తూ పత్రికలన్నీ నేడు సంపాదకీయ వ్యాసాలు వ్రాశాయి.

ట్యునీషియాలో సమ్మెకుపిలుపు

సూయజ్ సమస్య విషయంలో ఈజిప్టును బలపర్చుతూ ఈవేళ ఒక గంటపాటు సమ్మెచేయాలని ట్యునీషియా ప్రభుత్వోద్యోగులకు, ప్రయివేట్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు నియోదస్తూర్ పార్టీ, ఇతర జాతీయపార్టీలు విజ్ఞప్తిచేశాయి.

ఇరాక్‌లో

సూయజ్ సమావేశానికి నిరసనగా బాగ్దాద్ కూటమిలో సభ్యత్వంగల ఇరాక్ దేశమంతటా నేడు బ్రహ్మాండమైన సమ్మెజరిగింది.

సూటు కార్మికులు సమ్మెచేసిన ఫలితంగా ఇరాక్ పెట్రోలియం కంపెనీకి చెందిన సూటు గొట్టాలగుండా ఈవేళ సూటు ప్రవాహం ఆగిపోయిందని బాగ్దాద్‌నుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నాయి.

సిరియాలో

ఈ వేళ సిరియాదేశ మంతటా సమ్మె జయప్రదంగా జరిగినట్లు దమాస్కస్‌కు చేరిన వార్తలు తెల్పుతున్నాయి.

దమాస్కస్ నగరంలో వేలాదిమంది ప్రజలు వీధులలో ప్రదర్శనలు చేస్తూ, పశ్చిమ రాజ్యాలకు వ్యతిరేకంగా నినాదాలిచ్చారు.

లెబనాన్‌లో

లెబనాన్ దేశంలోని పట్టణాలన్నిటిలోనుసార్వజనీన సమ్మె జయప్రదంగా జరిగింది.

బేరూట్‌లోని ప్రజలు వీధులలో నగరంలో ప్రదర్శనలు చేస్తూ, పశ్చిమ రాజ్యాలకు వ్యతిరేకంగా నినాదాలిచ్చారు.

సూయజ్ వివాదంపై బాగ్దాద్ కూటమి రాజ్యాల వైఖరి

లండన్, ఆగస్టు 16

ఈజిప్టుకు వ్యతిరేకంగా చేపట్టే విధంగాను, సాధ్యమైన స్వేచ్ఛను భద్రపర్చే విధంగాను సూయజ్ వివాదాన్ని పరిష్కరించాలని సూయజ్ సమావేశంలో పాల్గొంటున్న బాగ్దాద్ కూటమి రాజ్యాలైన ఇరాక్, పాకిస్తాన్, టర్కీ దేశాల ప్రతినిధులు నేడిక్కడ ప్రత్యేకంగా సమావేశమై తీర్మానించుకున్నారు.

మంత్రిత్వ శాఖల్లో లంచగొండితనం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖల్లో గెజిటెడ్ అధికారులు చేసిన అంచగొండితనానికిసంబంధించిన 27 కేసులను పట్టుకున్నామని నేడు శ్రీమతి తారిణిదిగమ్ ప్రకటన సమాధానంగా రాజ్యసభలో కేంద్రమంత్రి రాలబుంత్రి శ్రీ కాకాన్ వెల్లడిచేశారు.

సూయజ్‌పై మరొకరి అధికారానికి వీల్లేదు

ఈజిప్టు సార్వభౌమాధికారాల ప్రాతిపదిక పైనే పరిష్కారం కుదరాలని సాబ్రి ఉద్ఘాటన

లండన్, ఆగస్టు 16

ప్రశ్నకు జవాబుచెబుతూ ఖచ్చితంగా కాజర్ ముఖ్య సలహాదారు డెయిర్ బింగ్ కమాండర్ అలి సాబ్రి ఈవేళ విమానంలో లండన్ చేరుకున్నారు.

సూయజ్ సమావేశం వ్యవహారాలను పరిశీలిస్తూ ఉండేందుకు ఈయన వచ్చారు.

సూయజ్‌పై అంతర్జాతీయ అధిపత్యం అంటూ పశ్చిమ రాజ్యాలు తయారుచేసిన పథకాన్ని ఈజిప్టు నిరాకరిస్తున్నదని ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. "సూయజ్ సమస్యపరిష్కారానికి ఈజిప్టు ప్రతిపాదించినది ఒక్కటే మార్గమన్నారు. ఆ కాలువపై పూర్తి హక్కులు, నిర్వహణాధికారం, సూయజ్ కాలువ ఆర్థిక విషయాలపై సర్వాధికారాలు ఈజిప్టువే. ఎవరికైనా బలప్రయోగానికి పూనుకుంటే మేము ఆత్మరక్షణ చేసుకొని తీరుతాము" అని ఆయన అన్నారు.

"సూయజ్ కాలువపై అధికార నిర్వహణలో ఇతరదేశాలకు పాలు పంచుకునే హక్కులేదు. ఆదేశాలు కాలువను ఉపయోగించుకునే దేశాలు మాత్రమే ఒక వస్తువును కొనుక్కోడానికి అంగడిలోకి వెళ్ళినట్లే అంగడిపై ఏమాత్రం హక్కులు ఉంటాయో, సూయజ్ కాలువ విషయంలో ఈ దేశాలకూ అంతే", అని ఆయన అన్నారు.

తాను అధికార హోదాలో కాకే దన్నారు సూయజ్ విషయమై తన పథకం ఏదైనా ఉన్నదా అని విలేఖరులు అడిగారు. "అది కాజర్ పథకమే" అన్నారు. రాయబారాలు జరపే అధికారం తన కేమీలేదన్నారు.

"ఈజిప్టు స్వాతంత్ర్యంతోనూ, సార్వభౌమాధికారాలతోనూ తొట్టెం కలిగి మళ్ళీ ఏలాంటి కాలికీ ఒప్పనిది అదేదో అడుగుతున్నారు" అని ఒక విలేఖరి అడిగినప్పుడు "ఈజిప్టు ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచిస్తుంది" అని సాబ్రి సమాధానమిచ్చారు.

సూయజ్ కాలువను ఉపయోగించే దేశాలన్నిటితోనూ ఒక సమావేశం జరపాలని కాజర్ సూచించారని, ఇప్పటి సమావేశంకన్నా అది సత్ఫలమయిన సమావేశం కాగలదని ఆయన అన్నారు.

లండన్ సమావేశంలో ఈజిప్టు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్గొనదన్నారు. (సాబ్రి ఎలాగూ లండను వచ్చాక కాబట్టి ఈజిప్టుకు మరొక ఆహ్వానం పంపవచ్చునే పదింతలు తోడుగా ఉన్నాయి.)

లండను సమావేశంవల్ల మంచి ఫలితం ఏమయినా ఉంటుందనుకుంటారా అని విలేఖరులు అడిగారు. "ఉండవచ్చునేమో" అని మాత్రం ఆయన జవాబుచెప్పారు.

సూయజ్ తగాదా విషయమై ఇరాక్ మధ్యవర్తిత్వం గురించి అడుగగా, ఇరాక్‌ను మధ్యవర్తిత్వం జరపమని కాదు కోరలేదనీ, ఈజిప్టు సార్వభౌమాధికారాల ప్రాతిపదికపైనే ఈ సమస్య పరిష్కారం కాగలదనీ జవాబు చెప్పారు.

ఈజిప్టుపై దండయాత్ర జరుగుతే రష్యా సాయం కోరుతారా అన్న ప్రశ్నకాయన జవాబు చెప్పనిరాకరించారు.

సూయజ్ సమావేశం నేడు అనుకున్నదానికన్నా మంచి వాతావరణంలో ప్రారంభమయిందని ఇక్కడి పరిశీలకులు అంటున్నారు. కలవని తలపుగా అలి సాబ్రి లండను రావడం ఇందుకొక కారణమనికూడా అనుకుంటున్నారు.

ఎడిటర్లు వద్దని బ్రిటనుకు పత్రికల సలహా

సూయజ్ సమస్య విషయంలో పిడివాదం కూడదని బ్రిటిష్ ప్రభుత్వానికి కొన్ని పత్రికలు సలహాయిచ్చాయి. ఉదాహరణకు 'మాంచెస్టరు గార్డియన్' పత్రిక "బ్రిటనిప్పుడు పునరాలోచన ప్రారంభించకపోతే, కానయితే ఇంకా చాలదూరం పోవలసి ఉన్నద"ని రాసింది.

ముఖ్యంగా భారత ప్రభుత్వపు సలహాలను శ్రద్ధతో వినాలని ఆ పత్రిక సంపాదకీయంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. "ఎదురుదెబ్బలంటే కాజర్‌తో తుద్దంగా చర్చించిన మీదటే భారత ప్రతినిధి ఈ సమావేశంలో పాల్గొంటున్నాడ"న్నది.

"బ్రిటిష్ పథకం ప్రకారం సూయజ్ కాలువపై పెత్తనం ఒక అంతర్జాతీయ సంస్థది అవుతుందికాని, నిర్వహణాధికారం ఈజిప్టు దేశానికే ఉంచుతూ, అంతర్జాతీయ అజమాయిషీకి అవకాశం కలిగించడం భావ్యమని భారతదేశం భావిస్తున్నట్లున్నది. ఈ కండిషంటికి కేడాయేయుంతకా పథకం కాదు. బ్రిటిష్ తన పథకాన్నే పట్టుకొని మొండితనం చూపకపోతే అవకరంలేదు" అని ఆ పత్రిక సంపాదకీయంలో రాసింది.

గుజరాత్ అంతటా రాజీనామా పరంపరలు

ద్విభాషారాష్ట్ర నిర్ణయానికి అసమ్మతిగా

అహమ్మదాబాద్, ఆగస్టు 16

గుజరాత్‌లోని వివిధ ప్రాంతాల్లోని పంచాయితీల్లో, మునిసిపల్ కౌన్సిళ్లలో, కాంగ్రెసు సంఘాల్లో తమకుగల సభ్యత్వాలకు ఐదవులకు అనేకమంది ద్విభాషారాష్ట్ర నిర్ణయానికి అసమ్మతిగా రాజీనామాలుయిచ్చినట్లు ఇక్కడికి వార్తలు చేరుతున్నాయి.

విరమగమ్ మునిసిపాలిటీకి చెందిన అందరు సభ్యులూ రాజీనామాలు ఇచ్చారు.

అహమ్మదాబాద్ నుండి శాస్త్రి శాసన సభకు ఎన్నుకోబడిన ఇద్దరు కాంగ్రెసు సభ్యులు రాజీనామాలు నిచ్చారు.

బరోడా నుండి పార్లమెంటుకు స్వతంత్ర సభ్యుడుగా ఎన్నుకోబడిన శ్రీ ఇందుభాయి అమీన్ ద్విభాషా రాష్ట్ర నిర్ణయానికి అసమ్మతిగా తన సభ్యత్వానికి రాజీనామాను పంపారు.

బిహెసానానుండి ఎన్నుకోబడిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ కాంతిలాల్ పాతన సభ్యత్వానికి రాజీనామాను మహాగుజరాత్ విద్యార్థి సమితివారికి అందజేశారు.

అహమ్మదాబాద్‌లో ఈ వేళ రోడు సంఘటనలు మిగతా ప్రాంతంగానే వున్నదని అధికారులు ప్రకటించారు. కొన్నిచోట్లలో మరల తెరువబడ్డాయి. మునిసిపల్ బస్సులు తిరుగుతున్నాయి. విద్యార్థులు మూత్రం సత్యాగ్రహం కొనసాగించుతూనే వున్నారు. ఈ వేళ ఉదయాన్నుండి 18 గంటల పాటు మళ్ళీ కర్ఫ్యూ ఉత్తర్వులను ప్రకటించారు. ఈవేళ కర్ఫ్యూ ఉత్తర్వులను ధిక్కరించిన కారణంతో 22 మందిని అరెస్టుచేశారు.

కర్ఫ్యూ ఉత్తర్వులను ధిక్కరించినందుకు అరెస్టు చేయబడినవారిలో బాయి శాసన సభ్యుడు డాక్టర్ అముల్ దేశాయి, పట్టణ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జితేంద్రమెహతాలను నేడు జిల్లామేజస్ట్రేట్ విచారించి, వారిపై పోలీసులు పెట్టిన కేసును కొట్టివేశారు.

ఇదే కారణంతో అరెస్టు చేయబడిన శ్రీ హెచ్ బి కాపుల్ కేసును సెప్టెంబరు 21 వ తేదీకి వేశ స్పెషల్ మెజిస్ట్రేట్ వాయిదా వేశారు.

శ్రీ గోపాలన్‌కు కర్ఫ్యూ పాస్ నిరాకరణ

ప్రస్తుతం అహమ్మదాబాద్‌లో వున్న లోక్‌సభలోని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ నేడిక్కడ ప్రకటనచేస్తూ నగరంలో ప్రజలను కలుసుకొని వాస్తవిక పరిస్థితులను తెలుసుకొనేందుకు తానుఅవసరమైతే కర్ఫ్యూ ఉత్తర్వులను ఉల్లంఘించి అతిక్రమించడానికికూడా వెనుదీయనని తెలిపారు.

ఆయన ప్రకటనలో యిలావుంది "అహమ్మదాబాద్‌లో ఏమి జరుగుతున్నదో తెలుసుకొనని, ఆ విషయాల పన్నింటినీ పార్లమెంటు సభ్యులమండుంచాలనే ఆశతోనే నిన్నటిదాకా గుజరాత్ ప్రజల జాతీయ వాంఛ అయిన మహాగుజరాత్‌ను సాధించేందుకు పార్లమెంటు సభ్యులు కృషిచేసేందుకు తా సహకార సేకరణ వినియోగపడుతుందని ఆశించుకున్నాను.

ప్రజలను కలుసుకొనే భాగంలో ఆగస్టు 11 వ తేదీన శ్రీ కృష్ణదేవ తన్నినగాజే "కర్ఫ్యూపాస్" కోసం దరఖాస్తు పెట్టుకొన్నాను. పాస్ కోసం నేను చేయబడిన ప్రయత్నిన్ని మంత్రులేగాను అయితేఈసందర్భాలలో జరిగిన అనుభవాలను ప్రజాప్రతినిధి అయినవారు ఎవ్వరూ సహించలేరు. ప్రజలపట్ల కొన్ని కర్తవ్యాలను నెరవేర్చుటకు బాధ్యత కలవారైనందుకు "కర్ఫ్యూపాస్" లేనంత మాత్రాన కర్తవ్యాన్ని నిర్వహించకుండా మానివేయాను. ప్రజలనుస్వయంగా కలుసుకొనివారిభావాలను నేను తెలుసుకోవలసి వుంది. ఇందుకోసం నేను కర్ఫ్యూ ఉత్తర్వులను అతిక్రమించడానికికూడా వెనుదీయను. కాని అవకాశం వున్నంతవరకూ కర్ఫ్యూ ఉత్తర్వులను అతిక్రమించాలనే భావం నాకులేదు.

సంతకాల సేకరణకు విద్యార్థుల కృషి

బొంబాయి ద్విభాషా రాష్ట్రానికి తమ అసమ్మతిని తెలుపుతూ గుజరాత్‌కు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని కోరుతూ పదిలక్షల సంతకాలతో ఒక మెమొరాండమును రాజ్యసభ అధ్యక్షునికి సమర్పించాలని మహాగుజరాత్ విద్యార్థి సమితి, తదితర సంస్థలు నిశ్చయించాయి.

సంతకాల సేకరణలో కొంతమంది మిల్లుయజమానులు, కాంగ్రెసువాదులు కూడా పాల్గొంటున్నారు.

సరిహద్దు సమస్యపై ఆంధ్రగవర్నర్ ప్రసంగం

ఔచిత్యభంగమేమీ లేదని ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారి ప్రకటన

కర్నూలు, ఆగస్టు 17

ఆంధ్ర - మద్రాసు సరిహద్దుల విషయమై ఆంధ్ర గవర్నరు త్రివేదీ తన ప్రసంగంలో ఉపన్యసించిన విషయాలలో ఔచిత్య భంగం ఏమీలేదని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బి గోపాలరెడ్డిగారు నేడు ఆంధ్ర శాసనసభలో తెలియజేశారు.

ఆంధ్రగవర్నరు ప్రసంగంపై మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన విమర్శను ప్రభుత్వం కమ్మనించిందా అని శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్యగారు చేసిన ప్రశ్నకు సమాధానంగా గోపాలరెడ్డిగారిలా అన్నారు.

"సుబ్రహ్మణ్యంగారు చెప్పిన వాక్యాలు పత్రికలలో సరిగ్గా ప్రచురించబడలేదేమోనని నా అనుమానం. ఏమైనా ఆయన విమర్శ మాత్రం నిరాధారమైనది.

"ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదాల విషయమై మూడైనిఆరువారాల క్రితమేమద్రాసు ప్రభుత్వానికి తెలియజేశాను. కనుక గవర్నరు త్రివేదీ తన ప్రసంగంలో ఈవిషయాన్ని ఉదహరించడంలో ఔచిత్యభంగం ఏమాత్రమూ లేదు.

"నవంబరు 1955 లో సరిహద్దుల విషయమై చర్చలు జరిగాయి. ఆచర్చలను కొనసాగించాలని ఏప్రిల్ 6 వ మద్రాసు ముఖ్యమంత్రి మాకు కాబ్రాశారు. ఈవిషయాన్ని మేము తీవ్రంగా ఆలోచించాము. భారతదేశం మొత్తంమీద సరిహద్దు సమస్యా పరిష్కారానికి ఖచ్చితమైన సూత్రాలను నిర్దేశించవలసి దిగా కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము. వారి సమాధానంకొరకు ఎదురుచూస్తున్నాము. కేంద్రప్రభుత్వానికి పంపనలేఖ ప్రతిని జూలై 20వ మద్రాసు ప్రభుత్వానికి కూడా పంపాము. మాకు మద్రాసు ప్రభుత్వం నుండి ఇంకా సమాధానంరాలేదు" అని గోపాలరెడ్డిగారన్నారు.

శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్యగారడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ గోపాలరెడ్డిగారు ఇలా అన్నారు.

"బళ్ళారి విషయంలో అంతిమ పరిష్కారం అయిపోయిందని నేను భావించటంలేదు. ప్రధాని చెప్పినట్లు 'ఏదీ అంతిమనిర్ణయం' కాదు.

ఆగస్టు 20 కి అసెంబ్లీ వాయిదా

కర్నూలు, ఆగస్టు 17

ఆంధ్రశాసన సభ సమావేశం ఆగస్టు 20 వ తేదీకి వాయిదా పడింది.

లండన్‌లో సూయజ్ సమావేశం ప్రారంభం

సమావేశం నడవుతూన్న పద్ధతిలోని ఆక్షేపణీయాంశాలపై షెపిలోవ్ విమర్శ

లండన్, ఆగస్టు 16

సూయజ్ వివాదం గురించి చర్చించేందుకు నేడిక్కడ 22 దేశాల సమావేశం ప్రారంభమైంది. బ్రిటిషు ప్రధాని ఈడెన్ లాంఛనప్రాయంగా సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రసంగించారు. మధ్యాహ్నం సమావేశంలో షెపిలోవ్ ప్రసంగిస్తూ, సమావేశాన్ని ఏర్పాటు చేయడంలోగల ఆక్షేపణీయాంశాలను వివరించారు. పశ్చిమరాజ్యాల పథకాన్ని డల్లస్ వివరించారు.

లండన్‌లోని లాంకాస్టర్ భవనంలో సూయజ్ సమావేశం ఈవేళ ఉదయం గ్రీనిచ్ కాలమాన ప్రకారం 10 గంటలకు ప్రారంభమైంది.

బ్రిటిషు ప్రధాని ఈడెన్ లాంఛనప్రాయంగా సూయజ్ సమావేశాన్ని ప్రారంభిస్తూ కొద్దిసేపు ప్రసంగించారు. కొండో ప్రసంగయుద్ధంతర్వాత క్రమంగా లోయింటర్ వివమవరిస్థితి ఎప్పుడూ ఏర్పడలేదని ఈడెన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

లాంకాస్టర్ భవనంలోకి ప్రవేశించేటప్పుడు బ్రిటిషు ప్రధాని ముఖం చిటపటలాడుతున్నట్టు కన్పించింది.

"మనపాలా మీ కందరికీ స్వాగతమిస్తున్నాను. మీరిచ్చే సలహాలకల్ల సర్వశిరసావహించుటకు నేను సిద్ధస్తున్నాను. మీ కృషి ఫలప్రదమగునాగాక!" అంటూ ఈడెన్ తన స్వాగత వచనాలు ముగించారు.

అటుతర్వాత బ్రిటిషు విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ లండన్ సమావేశానికి శాశ్వత అధ్యక్షుడుగా వ్యవహరించాలని సదస్సు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

కార్యక్రమావళిని ఆటే చర్చలు లేకుండానే సభికులు ఆమోదించారు.

ఉదయం సమావేశం 90 నిముషాలు సేపు జరిగింది. ఈ 90 నిముషాలలోను అమెరికా విదేశాంగమంత్రి డల్లస్ రెండుసార్లు మాట్లాడారని తెలుస్తోంది.

సమావేశ వివరాలను పత్రికలవారికి వివరించేటప్పుడు పాశ్చాత్య ప్రతినిధి వర్గాలన్నింటికీ వుండాలని నేటి సమావేశంలో నిశ్చయించినట్టు తెలుస్తోంది. అయితే ఈ సమావేశం రహస్య సమావేశం అన్న విషయాన్ని మాత్రం దృష్టిలోవుంచుకొని పత్రికల వారికివివరించాలని నేటి సమావేశంలో నిశ్చయించారట.

సూయజ్ సమావేశం నేటి మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి సమావేశమైంది.

సమావేశం నడుపుతూన్న తీరుకు రష్యా ఆక్షేపణ

"సూయజ్ సమస్య శాంతియుత పరిష్కారమే సోవియట్ లక్ష్యం. ఈ ఉద్దేశంతోనే లండను సమావేశంలో సోవియట్ ప్రతినిధులు పాల్గొంటున్నదని, సోవియట్ విదేశాంగమంత్రి షెపిలోవ్ నేటి సమావేశంలో తొలి ప్రసంగం చేస్తూ అన్నారు.

షెపిలోవ్ ప్రసంగం పాశ్చాత్య సోవియట్ రాయబార కార్యాలయం వారు ప్రచురించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు "ప్రపంచం అంతటా ఉద్రిక్తత పెరుగుతున్నదనీ, ఆ ఉద్రిక్తతకు కారణం పాశ్చాత్య రాజ్యాలు అనుసరిస్తున్న విధానమేనని సోవియట్ ప్రభుత్వం నమ్ముతుందనీ, ఈ సమావేశం నడుపుతూన్న తీరుకు రష్యా ఆక్షేపణ తెలుపుతుందనీ, ఈ సమావేశం నడుపుతూన్న పద్ధతిలోని ఆక్షేపణీయాంశాలు కొన్ని వున్నాయనీ, ఈ సమావేశం ఏర్పాటు చేసిన పద్ధతిని గురించి, దీనిని నడపటం [illegible] సోవియట్ కొన్ని ఆక్షేపణలున్నాయి.

"ఈ సమావేశానికి ఆహ్వానాలు పంపిన మార్గం కేవలం కొద్దిమాత్రమే 1888 వ సంవత్సరం ఒడంబడికపై సంతకంచేసిన దేశాలు (బ్రిటన్, ఫ్రాన్స్) మాత్రమే అయితే, అది ఆ ఒడంబడికపై సంతకం చేసిన దేశం కాదు. ఆ ఒడంబడికపై సంతకం చేసిన ఇతర దేశాలలో మాకు దగ్గరసంబంధం కలిగి వున్నవి. ఇక సూయజ్ కాలువను ఉపయోగించుకుంటున్న అత్యధిక దేశాలు విషయం చెప్పనే అక్కరలేదు.

ఇక ఈజిప్టు విషయం సూయజ్ కాలువ ఆ దేశపు భూభాగం లోనిది. ఆ కాలువపై పాశ్చాత్య మౌఖికాధికారులు ఈజిప్టు ప్రభుత్వానికి మరి అటువంటి దేశంతో సంప్రతించకుండానే ఈసమావేశాన్ని తలపెట్టారు."

సమావేశంలో పాల్గొనవలసిన దేశాలు

1888 వ సంవత్సరపు ఒడంబడికపై సంతకాలు చేసిన ప్రభుత్వాల్లో ఆస్ట్రియా-హంగరీ సామ్రాజ్యప్రభుత్వమొకటని, ఆ సామ్రాజ్యానికి వారసులయిన ఆస్ట్రియా, హంగరీ, చెకోస్లోవేకియా, యుగోస్లావియా దేశాలకు ఈ సమావేశంలో పాల్గొనేహక్కు ఉన్నదని షెపిలోవ్ వివరించారు. తూర్పుజర్మనీ, పైన, సముద్రతీరదేశాలయిన పోలెండు ఎస్తోనియా, లిథువేనియా, లాట్వియా, ఫిన్లాండు దేశాలూ, అరబ్బు దేశాలూ ఈ సమావేశంలో పాల్గొనవలసిన ఆవశ్యకతనుకూడా షెపిలోవ్ వివరించారు.

1888 వ సంవత్సరపు ఒడంబడిక మరితులనిగాని పాటించకపోయినట్లయితే ఈ సమావేశాన్ని లండనులో కాకుండా, కైరోలో జరిపి ఉండవలసింది అని ఆయన అన్నారు.

ఇదంతా వివరించి, సమావేశంలో పాల్గొనవలసిన దేశాల మధ్యనుంచి తటస్థంగానూ, ఈజిప్టులో సంప్రతించకపోవడంలోనూ, పశ్చిమరాజ్యాలపక్షపాతధోరణితో వ్యవహరించాయని ఖండించారు. 1888 వ సంవత్సరపు ఒడంబడికను భగ్నంచేయజూస్తున్నారు.

ఈ సమావేశాన్ని తలపెట్టడంలో కనుక ఉద్దేశాలు కల్పితం అయినట్లయితే

(మిగతా 4 వ పేజీలో)

1956 ఆగస్టు 18 శనివారం
దుర్ముఖినామ సంవత్సర
శ్రావణ శుద్ధ
ద్వాదశి వ 11-9
పూర్వాషాఢ వ. 2-22

విశాలాంధ్ర

శనివారం 18 8 56

కౌలుదారీ బిల్లు

కౌలుదారీ శాసనం చేస్తామనీ, దున్నేవాడికి భూమిపై హక్కు నిస్తామనీ పాలకవర్గంగా వున్న కాంగ్రెసుపక్షం ఎంతో కాలంగా వాగ్దానం చేస్తూ వచ్చింది ఎన్నికలు వచ్చినపుడల్లా ఈ విషయాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చి, ప్రజలనుండి ఓట్లు అభ్యర్థించుతూ వచ్చింది కాని ఆచరణలో తదనుగుణమైన చట్టాలను చేయక కాలయాపన చేస్తూవచ్చింది తత్ఫలితంగా కౌలుదారీ శాసనం వస్తుందనే వెరుపుతో భూస్వాములు చాలమంది కౌలుదార్లను ఇదివరకే తొలగించారు

ఇంత ఆలస్యంగానైనా ప్రస్తుత శాసనసభా సమావేశంలో ఆంధ్రప్రభుత్వం కౌలుదారీ బిల్లును ప్రతిపాదించినందుకు రైతాంగం హర్షించుతుంది ఐతే చెమటోడ్చి భూమినిదున్నే రైతుకు ప్రభుత్వానికిమధ్యవుండే భూస్వామ్య వర్గాన్ని – పరాన్నభుక్కులను – తొలగించాలనే దృష్టితో ఆంధ్ర మంత్రివర్గం ఈ బిల్లును తేవడం లేదు లక్కరాజు కమిటీ సూచించినట్లుగా కౌలుదారీ విధానం కొనసాగవలసిందేననీ, అయితే పండించే సాగుదారునుండి లాభం గుంజే అవకాశం భూస్వాములకు వుండాలనే దృష్టితోనే ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది అందుచేత ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఒకవైపున కేంద్ర ప్రభుత్వం పంటలో నాలుగోవంతు లేక ఐదోవంతు మాత్రమే కౌలురేటుగా వుండాలని సూచించగా, ఆంధ్ర ప్రభుత్వం ఎక్కువ భూములకు పండిన పంటలో దాదాపు సగం రేటును కౌలుగా భూస్వామి స్వీకరించే అవకాశాన్ని కలుగజేసింది

మనరాష్ట్రంలో ఇప్పుడు కౌలుదార్లస్థితి అధ్వాన్నంగా వుంది భూస్వామి తన చిత్తం వచ్చినపుడు కౌలుదార్లను తొలగించే విధానం అమలులో వుంది మాగాణీ ప్రాంతాలలో ఎకరానికి 16 లేక 18 బస్తాల కౌలురేట్లువున్న దారుణ వుదాహరణలుకూడ లేకపోలేదు అందుచేతనే కౌలుదారీపద్ధతి "జీతం బత్తె లేని పాలేరుతనం" అనే జనవాక్యం రైతాంగంలో ప్రచారంలోవుంది ఐనప్పటికీ భూమికొరకు వ్యవసాయదారులలోవుండే తహతహ వలన దుర్భరమైన కౌలురేట్లకైనా సరే తలవొంచి వారు కాళ్ళు తీసికుంటున్నారు. పండినా పండకపోయినా, తమ కేమీ మిగులకపోయినా ఒప్పుకున్న మొత్తాన్ని కౌలుదార్లు భూస్వామికి చెల్లించాలిసి వస్తుంది అలా ఋణభారం నెత్తినపడిన కౌలుదార్లు ఎందరోవున్నారు

అందుచేత ప్రస్తుతం శాసనసభలో ప్రవేశపెట్టిన కౌలుదారీ బిల్లు, కొంతవరకు కౌలుదార్లకు ప్రయోజనకారిగానే వుంటుంది ఐతే ప్రభుత్వం బిల్లులో సూచించిన కౌలురేట్లు హెచ్చుగావున్నాయి వాటిని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం సూచించినట్లుగా తగ్గించాలసి వుంటుంది

ఉదాహరణకు మొదటి తరగతి నీటిసౌకర్యమున్న మాగాణి భూములకు పంటలో నూటికి 50 వంతుల కౌలురేటుగా ప్రభుత్వంసూచించింది దీనిని40 వంతులకు తగ్గించాలి రెండో రకం నీటి సౌకర్యాలున్న భూములకు కౌలు రేటును మూడో వంతుకు తగ్గించాలి. నూతులద్వారా సాగుచేసే భూములకు కౌలురేటును నాల్గో వంతుకు తగ్గించాలి.

మెట్టభూములలో పండించే ఆహారపంటలకు, వేరుశెనగ, ప్రత్తి వగైరా పంటలకు కౌలురేటును మూడోవంతుకు తగ్గించాలి. పసుపు, మిర్చి, చెరుకు, పుల్లిపాయ వగైరా పంటలకు నాలుగోవంతుకు తగ్గించాలి

ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులో ప్రస్తుతం కౌలుదార్లుగా వున్నవారు సాగుచేస్తున్న భూములు మూడేళ్ళవరకు వారి స్వాధీనంలో వుండాలని సూచించింది. ఇకముందు యిచ్చే భూముల కౌలుకాల పరిమితి ఆరేళ్లుగా వుండాలని సూచించింది

అంతేగాని పెద్ద భూస్వాములకు, శాశ్వతాధికారంగా కౌలు కిచ్చిన చిన్న భూమందులకు మధ్య విచక్షణను బిల్లు చూపడంలేదు ఇది పొరపాటని అభిప్రాయ పడుతున్నాము. విస్తీర్ణమైన భూములు గలిగిన భూస్వాముల పొలాలను సాగుచేస్తున్న కౌలుదార్లను తొలగించేందుకు భూస్వాములను అవకాశమివ్వరాదు ఒక కుటుంబక్షేత్రం లోపు భూమివున్న, లేక 1600/ రూపాయలకు లోపు ఆదాయం వచ్చే చిన్న భూహామందులకు మాత్రం తాము స్వయంగా సాగుచేసుకునే అవకాశం కలుగజేయాలి.

ఏమంటే ఉపాధ్యాయులుగానో, చిన్న వుద్యోగులుగానో ఇతరచోట్ల జీవించుతున్నవారు, ఇతరవృత్తులను శాశ్వతాధికారంగా అవలంబించినవారు తమకున్న స్వల్పభూములను కౌలుకిచ్చిన వుదాహరణలు మన రాష్ట్రంలో చెప్పదగినన్నివున్నాయి అట్టివారికి స్వంత సాగుచేసుకునేందుకు అవకాశం యివ్వాలి లేనిచో ఇలాంటి వారందరినీ సమీకరించి, భూస్వాములు అసలు కౌలుబిల్లు వుద్దేశ్యాలనే భగ్నంచేసే ప్రమాదముంది

అలాగే మూడు కుటుంబ కమతాలకు మించిన భూములున్న పెద్ద భూస్వాముల అదనపు భూమిని తప్పనిసరిగా బీదరైతులకు, వ్యవసాయ కూలీలకు కౌలు కిప్పించాలని కూడ ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం సూచించింది కమతాల సీలింగు నిర్ణయించే లోపుగా ఈసూచన అమలు జరపడంవల్ల వ్యవసాయ దారులలో వున్న భూదాహాన్ని కొంతవరకు సంతృప్తి పరచవచ్చు

పై మార్పులతో బిల్లును త్వరగా చట్టంగా చేసేందుకు ప్రజాస్వామ్యవాదు లందరూ కలసి కృషిచేయాలి. ఈలోగా కౌలుదార్లను భూములనుండి తొలగించేటందుకు జరుగుతున్న భూస్వాముల కుట్రలను ఓడించడానికి రైతాంగ శ్రేయస్సు కోరేవారంతా పూనుకోవాలి

ఆంధ్రలో చేనేతపరిశ్రమ అభివృద్ధికి 269 లక్షలు

***

ద్వితీయ ప్రణాళికాకాలంలో ఖర్చుపెట్టదలచామని మంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 16

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమాభివృద్ధికై మొదటి 2 కోట్ల 69 లక్షల ఖర్చుయ్యే అనుపథకాలను ప్రభుత్వం చేపట్టిందని నేడు శాసనసభలో శ్రీ పుత్సల సత్యనారాయణగారు యిచ్చిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ కుంటిబయ్యగారు తెలియజేశారు

ఇందులో ఈ యేడు బడ్జెటులో రు 55 లక్షల 27 వేలు ఖర్చుయ్యే పథకాలను కేర్చామనికూడ తెలియజేశారు

ఈ పథకాలకు అయ్యే మొత్తం ఖర్చు, మొదట సంవత్సరానికి అయ్యే ఖర్చు వివరాలు ఇవి (మొత్తం ఖర్చు బ్రాకెట్లలో ఇవ్వబడింది) (1) ప్రాథమిక సహకార సంఘాలకు వాటా ధనం, పనిముట్లుబడి అప్పులు (70 లక్షలు), 14 లక్షలు, (2) ఆంధ్ర చేనేత సహకార సంఘానికి అప్పులు (25 లక్షలు), 7 లక్షలు, (3) ఆంధ్ర చేనేత సహకార వాణిజ్యఉద్యమాన్ని విస్తృతపరచడానికి (53లక్షలు79 వేలు లక్షలు), 9 లక్షలు 33 వేలు, (4) పని నైపుణ్యం అభివృద్ధి, ఉద్యమవ్యయం (67 లక్షలు, 68 వేలు) 13 లక్షలు, 75 వేలు, (5) అద్దకం ఫ్యాక్టరీల స్థాపనకు (2 లక్షలు, 52 వేలు) 1 లక్ష, 14 వేలు, (6) రిబేట్ పథకం (50 లక్షలు), 10 లక్షలు, ఈ పథకాలకు అయ్యే మొత్తం ఖర్చు రు 2 కోట్లు, 68 లక్షల, 99 వేలు మొదటి సంవత్సరానికి అయ్యే ఖర్చు రు 55 లక్షలు, 27 వేలు

ప్రతిసంవత్సరమూ 5,000 మంది చొప్పున మొత్తం 25,000 మంది చేనేతవారిని సహకార సంఘాలలోకి తీసుకోవాలనే ప్రతిపాదన వుంది చేనేత సహకార సంఘాలకు వాటాధనం చెల్లించి సభ్యులుగా చేరేందుకు వీలుగా చేనేతవారికి అప్పులు ఇవ్వడతాయి సహకార సంఘాలలో చేర్చుకొన్న కొత్తమగ్గాలలో ప్రతిమగ్గానికి పని పెట్టబడికింద రు 200 లు చొప్పున అప్పులు ఇవ్వాలనే ప్రతిపాదనకూడ వుంది ఈ పథకంకింద మొత్తం అయ్యే ఖర్చు రు 70 లక్షలు

ప్రాథమిక చేనేత సహకార సంఘ సభ్యులు ఉత్పత్తి చేసిన బట్టనుకొని వాణిజ్యం నెరపేందుకు పని పెట్టుబడి కింద ఆంధ్ర చేనేత సహకార సంఘానికి పెన్సు ఫండునుండి రు 25 లక్షలు ఇస్తారు మొత్తం 5 కోట్ల 70 లక్షల గజాల బట్ట కొనాలని, 5 కోట్ల ఆరు లక్షల గజాల బట్ట అమ్మాలని అనుకొన్నారు

ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం ఈ ప్రణాళికా కాలంలో అదనంగా 60 విక్రయ కేంద్రాలను నెలకొల్పుతుంది పట్టణాలలో 5 ఎంపోరియమ్‌లను, 6 కేంద్ర డిపోలను (గోదాములు) స్థాపిస్తుంది ఇప్పుడు వున్న 6 మొబైల్ వ్యాన్‌లకాక, మరో 6 వ్యానులు ఏర్పాటు చేస్తుంది అదనంగా మరో ఇద్దరు మార్కెటింగ్ ఆఫీసర్లను నియమిస్తుంది ఇందుకోసం మొత్తంఅయ్యే ఖర్చు రు 53 లక్షల 79 వేలు

ఈ అయిదేళ్లలోనూ చేనేత సహకార సంఘాలకు 990 పెడల్ మగ్గాలు 1,650 ఫ్రేమ్ మగ్గాలు, కోయంబత్తూరు నమూనా మగ్గాలు 3,300 లు సరఫరా చేస్తారు సాంకేతికంగా సహాయ పడటానికి అదనంగా సిబ్బందిని నియమిస్తారు మర్చింగ్ వగైరా బట్టలను ఆధునికపద్ధతులలో తయారు చేయడానికై అదనంగా మూడు ఫ్యాక్టరీలు నెలకొల్పుతారు ఈపథకం కోసం మొత్తం రు 66 లక్షల, 68 వేలు ఖర్చు అవుతుంది

చిత్తూరు, విశాఖపట్నాలలో రెండు నూలు అద్దకపు కేంద్రాలు స్థాపిస్తారు మొత్తం 45,200 చేళ్ళ నూలు అద్దకం చేయబడుతుంది ఇందుకోసం రు 2 లక్షల 52 వేలు ఖర్చు పెడతారు

చేనేత పట్టు అమ్మకంపై రిబేటు ఇచ్చే పద్ధతి ద్వితీయ ప్రణాళికాలంలో కూడ అమలు జరుగుతుంది ఇందుకోసం చేనేత సెస్ ఫండునుండి రు 50 లక్షలు ఖర్చు పెడతారు

ఈ ఖర్చులపై దాడి చేశారనే ఆరోపణతో అస్సాంలో పొండూ అనేచోట 400 మంది విద్యార్థుల్ని అరెస్టు చేశారు

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి హత్య

మహారాష్ట్ర ప్రాంతంలో

పూనా, ఆగస్టు 16

పశ్చిమ కాంకేన్ జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ యస్ యస్ బస్వార్ నేడుదయం కొంతమంది కొట్టిన దెబ్బుల ఫలితంగా చనిపోయాడని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యాలయంవారు తెలుపుతున్నారు

ఆయన మరణాన్ని గురించి కాంగ్రెసు కార్యాలయంవారు తెలుపుతున్న విశేషాలివి

సంయుక్త మహారాష్ట్ర సమస్యపై కాంగ్రెసు ప్రజలకు ద్రోహంచేసిందనీ, అందువలన ఈ సంవత్సరంస్వాతంత్ర్య దినోత్సవాలను బరిపే అస్థిత కాంగ్రెసువలేదని కొందరు అన్నారట శ్రీ బస్వార్ సభ పెట్టకూడదనీ చెప్పారని చెప్పించారటకూడా కాని వారు చెప్పించినప్పటికీ నిన్న టికోజాపూలియాలో జరిగిన సభలో శ్రీ బస్వార్ ప్రసంగించారనీ, సభానంతరం బస్తుండగా దారిలో కొంతమంది ఆయనని చుట్టుముట్టి కొట్టారట తత్ఫలితంగా ఆయన నేడు మరణించారట

వయోజన విద్యా కేంద్రాల మూసివేత

ప్రభుత్వ విధానానికి శాసనసభలో ఆక్షేపణ

కర్నూలు, ఆగస్టు 16

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగార్ల ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు శాసనసభలో సమాధానం యిస్తూ వయోజన విద్యా కేంద్రాలను ఆపుచేస్తూ ఉత్తరువులు యిచ్చారన్నారు గత సంవత్సరము రు 6,600 వయోజన విద్యా కేంద్రాలకు కేటాయించామనీ, ఈ సంవత్సరం లక్షరూపాయలు కేటాయించామనీ అన్నారు

శ్రీ మందపాటి నాగిరెడ్డిగారు పుపప్రశ్న వేస్తూ నూటికి 80 మంది చదువు లేని పరిస్థితిలో ఉన్నందున వయోజన విద్యాకేంద్రాలను తిరిగి తెరచే విషయం పునరాలోచిస్తారా అని అడిగారు

అందుకు శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ గడ్డాలు మీసాలు వచ్చిన తరువాత చదువు ఎక్కడ సాధ్యం అవుతుందన్నారు

అంతట శ్రీ కాశేశ్వరరావుగారు లేచి "టర్కీ, సైగాన్ దేశాలు స్వాతంత్ర్యము పొందిన తరువాత నిరక్షరాస్యత నిర్మూలనకు పూనుకొని విజయం పొందారు మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ యింకా మన దేశంలోని రక్షరాస్యులుగా ఉండవలసిన దౌర్భాగ్యం ఎందుకుండాలి? కాబట్టి డబ్బు లేదనే సాకుతో పూనిపేయకుండాలి" అన్నారు శ్రీ గోపాలరెడ్డి అందుకు ఏమీ జవాబు యివ్వలేదు

బర్మా దేశం నుంచి దిగుమతి చేసుకొనే బియ్యం తక్కువ ధరకు ఇకముందు పింహార్ దేశానికి లభించ వచ్చునని కొలంబో వార్త

కొల్లేరు ప్రాంతంలో వరద నిరోధక చర్యలు

త్వరలో ఒక నిర్ణయానికి వస్తామని ఉపముఖ్యమంత్రి ప్రకటన

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఆగస్టు 17

కొల్లేరు ప్రాంతంలో వరద నిరోధక చర్యలపై త్వరలోనే ఒక నిర్ణయానికి వస్తామని ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈవేళ శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంలో తెలియజేశారు తానూ, ముఖ్యమంత్రీ కొల్లేరు ప్రాంతంలో సెప్టెంబరు 1 నుండి నాలుగు రోజులపాటు పర్యటించదలచామని కూడ ఆయన అన్నారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, బుడమేరు రిజర్వాయరు, మల్లింపు పథకాలను కేంద్ర, రాష్ట్ర వరదనివారణ బోర్డులవారు ఉభయులూ అంగీకరించినట్లు తెలియజేశారు ఈ పథకాల అంచనాలు కేంద్రం ఆమోదంకోసం 1955 ఆగస్టులో పంపబడ్డాయన్నారు కేంద్రం తరఫున పథకాల అనుమతికై నిధులుకూడ కేటాయించిందన్నారు రాష్ట్రప్రభుత్వం బుడమేరు రిజర్వాయరు పథకాన్ని అమలుపరచే విషయంలో భిన్నాభిప్రాయం కలిగి వుందని చెప్పారు

రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి మొత్తం పన్నెండు వరద నివారణ పథకాలను పంపింది ఇందుకోసం 12½ కోట్ల రూపాయలయినా కేటాయిస్తారని ఆశించాం కాని కేంద్ర ప్రభుత్వం 8½ కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించింది ఈ సంవత్సరానికి 26 లక్షల రూపాయలు కేటాయించడ్డాయి బుడమేరు రిజర్వాయరు పథకానికి కోటి, 20 లక్షలు, మల్లింపు పథకానికి 37 లక్షలు ఖర్చు అవుతాయని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు, బుడమేరు రిజర్వాయరు పథకం మూడింట రెండువంతుల వరదను మాత్రమే నిరోధించడానికి సాధ్యమవుతుంది బుడమేరు ఇరువైపుల కరకట్టలు లేనందువల్ల ఒక మైలు దూరం ముంచివేస్తున్నదని నా పర్యటనలో తెలిసింది కొల్లేరు ముంపు తగ్గించవలసిన్నై ఆలోచిస్తున్నాం బుడమేరు రిజర్వాయరు కడితే జరిగే ప్రయోజనం అటే వుండదు ఇందుకోసం సమగ్రమైన పథకం కావాలి ఆ ప్రాంతంలో మళ్ళీ పర్యటించడం అవసరమని మాకు సలహా ఇవ్వబడింది నేనూ, ముఖ్యమంత్రి సెప్టెంబరు 1 నుండి 4 వ తేదీ రాజోలు, కొత్తపేట తాలూకాలలో కొన్ని గ్రామాలు గొంతులో తు నీళ్ళలో మునిగి వున్నవనీ, పేదవారి ఇళ్ళు ఎన్నో కూలిపోయాయని అన్నారు తాను స్వయంగా వెళ్ళి చూచినప్పుడు ఈ గ్రామాల ప్రజలు మూడు రోజులుగా తిండిలేక అల్లాడుతున్నట్లు తెలిసిందన్నారు పది రోజులకు కాటికాయలు పైనవే ఆధారపడి ప్రాణం ఆరచేత పట్టుకొని ఉన్నవారిని పైకం తాను చూశానని చెప్పారు ఏటిగట్టున పేదవారు కేసుకొన్న పాకలను, ఉద్యోగులు నిరంతరంగా పీకివేస్తున్నారని అన్నారు ప్రభుత్వంవరదబాధితులకు ఉచితంగా విత్తనాలు అందచేయడం, ఎరువులకు అప్పులివ్వడంమాత్రమేకాక పేదవారికి 15 కోజుల కు ఆహార ధాన్యం వుచితంగా పంచాలని విజ్ఞప్తిచేశారు వైనలేకుండ ఎడతెగకట్టున రాతికట్టడం కట్టాలని, తెడికట్టున కోనపల్లివరకు కట్ట పొడిగించాలని సూచించారు

శ్రీ యస్ రామచంద్రరాజు, మంత్రిగారు శాసనసభలోచేసిన ప్రకటనలో గోదావరివరదలను ప్రస్తావించకపోవడం గమనార్హమన్నారు

శ్రీ అప్పారావు గుప్త (కాం) ఒక్క కైకలూరు తాలూకాలోనే ఈఏడు పంటలకు జరిగిన నష్టం 60 లక్షలకు పైబడివుంటుందన్నారు ప్రధానంగా కొల్లేరు ప్రాంతంలో వరదలవల్ల జరుగుతున్న నష్టం అపారమన్నారు మురుగునీరు పారుదలకై లోగడ పథకాలు అమలుజరపాలని ప్రధానంగా ఉప్పుటేరును వెడల్పు చేయాలని అన్నారు

శ్రీ సున్నయ్య, శ్రీ కేసవరాపు మొదలగువారు ప్రసంగించిన తరువాత మంత్రిగారు సమాధానంతో చర్చ ముగిసింది

ఇళ్ల స్థలాలకై భూసేకరణ సమస్య

ఆంధ్ర శాసనసభలో అనధికార తీర్మానం

కర్నూలు, ఆగస్టు 17

హరిజనులు ఇళ్ళ స్థలాలకోసం భూమి సేకరించే సందర్భంలో ఇప్పటున్న పద్ధతికంటే సూక్ష్మతరమైన పద్ధతిని అనుసరించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు ఈవేళ శాసనసభలో తీర్మానం ప్రతిపాదించారు.

ఈవేళ అనధికార దినం చర్చలో హరిజన సభ్యులు, కాంగ్రెసు సభ్యులు పలువురు పాల్గొన్నారు

శ్రీ విశ్వేశ్వరరావుగారు తీర్మానం ప్రతిపాదిస్తూ, హరిజనులు ఇళ్ళ స్థలాల కోసం చాల తక్కువ మొత్తం కేటాయించబడిందన్నారు లోగడ పది లక్షల రూపాయలు కేటాయిస్తే, ఈ సంవత్సరం రెండు లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారన్నారు హరిజనుల ఇళ్ళ స్థలాలకు భూమి సేకరించే సందర్భంలో రెండు జీ ఓ లు అమలు జరుపుతున్నారని, వీటివల్ల కోరినంత ఫలితం పొందడం లేదని అన్నారు స్వల్ప వ్యవధిలోను, ప్రయాసు లేకుండాను హరిజనులకు ఇళ్ళ స్థలాలు లభించడం లేదన్నారు

పంచాయతీ శాఖామంత్రి తరపున ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, ఈ విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుందని హామీ ఇచ్చారు అభ్యర్థనీయమైన బంజర్లలో హరిజనులు ఇళ్ళు కట్టుకొంటే వారిని కెళ్లగొట్టకుండా చూస్తామన్నారు

ముఖ్యమంత్రి హామీ ఇచ్చినందుకు తీర్మానం ఉపసంహరించుకోబడింది (వి వి)

తమ దరఖాస్తులను ఉపసంహరించుకొన్నట్లు మంత్రి దృష్టికి తేబడింది ఇళ్ళకు స్థలాలు కేటాయించే సందర్భంలో ఇప్పటివున్న జీ ఓలు కొన్ని నిర్బంధాలు విధిస్తున్నాయనీ, వీనిని సవరించడానికి ప్రయత్నాలు జరగాలని సభ్యులు కోరారు

ముఖ్యమంత్రి దీర్ఘం కల్పించుకొని హరిజనుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కార చర్చలోకి వస్తున్నది దీనిని చర్చ లోకి రాకుండా భేషేజుగ్గా ఏమైనా వుందా? అని ప్రశ్నించారు

శ్రీ పిల్లలమర్రి ఒక అరగంట వ్యవధినిస్తే అలాగే చేస్తాం. (వి వి)

పరదనిరోధక పథకాల అమలులో నిర్లక్ష్యం

ఆంధ్ర ప్రభుత్వ విధానంపై శాసనసభలో పలువురి విమర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 16

వరద పరిస్థితిపై నేడు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులందరూ శాశ్వత వరద నివారణ పథకాలను అమలు జరపనందుకు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు. పలువురు సభ్యులు వరద బాధితులకు సత్వర సహాయమందించడము అవసరమని విజ్ఞప్తిచేశారు

శ్రీ విశ్వేశ్వరరావుగారు మాట్లాడిన తరువాత గాదిరాజు జగన్నాథరావుగారు (కాం) ప్రభుత్వం వరద బాధితులకు ఎప్పటికప్పుడు ఏదో ఒక సహాయం చేయడంకాక వరదలనుండి ప్రజలను రక్షించేందుకు శాశ్వత పథకాలను అమలుజరపాలని విజ్ఞప్తి చేశారు

శ్రీ జి రామిరెడ్డిగారు (కాం) ఒక్క గుంటూరుజిల్లాలోనే 2 లక్షల 80 వేల ఎకరాలు వరదలవల్ల దెబ్బతిన్నట్లు తెలియజేశారు నీలాసగరం నుండి పైకాళపురంవరకు కృష్ణకు కరకట్ట నిర్మించాలని కోరారు

శ్రీ డి గోపాలరెడ్డిగారు (కాం) ఏలేరు రిజర్వాయరు పథకం అమలు జరపాలన్నారు

శ్రీ మేకా కోటిరెడ్డిగారు (కాం) గుంటూరు జిల్లాలోని పెనుమూరు గ్రామ ప్రజలు సురక్షిత ప్రాంతానికి తరలడానికి తలకు ఒక్కరూపాయి చెల్లించుకోవలసి వచ్చిందన్నారు 30 గ్రామాలలో వాములు కొట్టుకొని పొయ్యాయని, వచ్చినబయళ్ళు నీటమునిగి పొయ్యాయని, అందువల్ల పశుగ్రాసానికికరవయిందని వెల్లడిచేశారు

శ్రీయస్ గోపాలకృష్ణగారు(ప్రజాపార్టీ) విశాఖపట్నం పెద్దాపురం తాలూకాల ప్రజలు ఏలేరు రిజర్వాయరు పథకానికై తమవంతు చెల్లించడానికి సిద్ధంగా వున్నారన్నారు

శ్రీ ఏ యస్ అప్పారావుగారు (కాం) శ్రీకాకుళం జిల్లాలో వరద ప్రాంతాలలో పర్యటించడానికై ఏ అధికారిగాని, మంత్రిగాని రాలేదని, వారి విషయంలో ప్రభుత్వంశ్రద్ధవహించడంలేదని విమర్శించారు

కలెక్టరు ఉపేక్ష

శ్రీ యస్ బ్రహ్మయ్య (పార్టీ) గోదావరిజిల్లా కలెక్టరు వరదబాధితులపట్ల ఉపేక్ష వహించారని ఆరోపించారు శాశ్వత వరద నివారణ పథకాల విషయమై పరిశీలించేందుకు అధికారులు, అనధికారులతో ఒకకమిటీని ఏర్పరచాలన్నారు

శ్రీ ముళ్ళపూడి రాజేశ్వరరావుగారు ఏటేటా వచ్చే వరదలనుండి కృష్ణలంకలను రక్షించేందుకు చుట్టూ చెట్లు పెంచాలని సూచించారు బుడమేరు ఆందోళన రాజకీయ ముసాకక్షతో జరుగుతున్నదని సంజీవరెడ్డిగారు అపోహపడుతున్నారనీ, ఇదినిజం కాదని అన్నారు

శ్రీ ముల్పూరి రంగయ్యగారు కొల్లేరుప్రాంత ప్రజలను వరదలనుండి రక్షించేందుకు ఒక సమగ్రపథకం అమలుజరపాలన్నారు వరద వచ్చినపుడు శిస్తు మినహాయింపులు ఇవ్వడం వల్ల మాత్రమే ఎక్కువ ప్రయోజనం లేదన్నారు.

శ్రీ కోదండరామయ్యగారు 1953 లో గోదావరి వరదలు వచ్చినతరువాత గోదావరి తీరవాసులకు గోదావరి కొంతపొంగిందంటే ప్రాణాలు అరచేతబట్టుకొని భయభ్రాంతితో అల్లాడిపోతుంటారని, గోదావరి వరదనిరోధక పథకం ఒకటి ఎందుకు ప్రభుత్వం తలపెట్టలేదని ప్రశ్నించారు

శ్రీ పైడి వెన్నయ్యగారు (కాం) గుంటూరు జిల్లాలో పెదకూరపాడు మండలపు గ్రామాలనీటమునిగిపోయాయన్నారు పెనుమూరి కింద కరకట్ట తెగిందని దాన్ని వెంటనే పూడ్చడం అవసరమని తెల్పారు తుంగభద్ర ముసుగుకాల్వ పథకం అమలు జరపాలని కోరారు

శ్రీ కృష్ణంరాజు బహద్దూరుగారు తుని తాలూకా గోదావరి వరదలకు గురిఅవుతూ వుందని ప్రభుత్వం ఈ తాలూకా విషయం పట్టించుకోవడం లేదని విమర్శించారు

శ్రీ గంజి జాగన్నాథరావుగారు పింఛాడు శాశ్వత వరద నివారణ పథకాల విషయమై పరిశీలించేందుకు అధికారులు, అనధికారులతో ఒకకమిటీ ఏర్పరచాలన్నారు

శ్రీ కొత్తపేట తాలూకాలలో కొన్ని గ్రామాలు గొంతులోతు నీళ్ళలో మునిగి వున్నవనీ, పేదవారి ఇళ్ళు ఎన్నో కూలిపోయాయని అన్నారు తాను స్వయంగా వెళ్ళి చూచినప్పుడు ఈ గ్రామాల ప్రజలు మూడు రోజులుగా తిండిలేక అల్లాడుతున్నట్లు తెలిసిందన్నారు పది రోజులకు కాటికాయలు పైనవే ఆధారపడి ప్రాణం ఆరచేత పట్టుకొని ఉన్నవారిని పైకం తాను చూశానని చెప్పారు ఏటిగట్టున పేదవారు కేసుకొన్న పాకలను, ఉద్యోగులు నిరంతరంగా పీకివేస్తున్నారని అన్నారు ప్రభుత్వంవరదబాధితులకు ఉచితంగా విత్తనాలు అందచేయడం, ఎరువులకు అప్పులివ్వడంమాత్రమేకాక పేదవారికి 15 కోజుల కు ఆహార ధాన్యం వుచితంగా పంచాలని విజ్ఞప్తిచేశారు వైనలేకుండ ఎడతెగకట్టున రాతికట్టడం కట్టాలని, తెడికట్టున కోనపల్లివరకు కట్ట పొడిగించాలని సూచించారు

శ్రీ యస్ రామచంద్రరాజు, మంత్రిగారు శాసనసభలోచేసిన ప్రకటనలో గోదావరివరదలను ప్రస్తావించకపోవడం గమనార్హమన్నారు

శ్రీ అప్పారావు గుప్త (కాం) ఒక్క కైకలూరు తాలూకాలోనే ఈఏడు పంటలకు జరిగిన నష్టం 60 లక్షలకు పైబడివుంటుందన్నారు ప్రధానంగా కొల్లేరు ప్రాంతంలో వరదలవల్ల జరుగుతున్న నష్టం అపారమన్నారు మురుగునీరు పారుదలకై లోగడ పథకాలు అమలుజరపాలని ప్రధానంగా ఉప్పుటేరును వెడల్పు చేయాలని అన్నారు

శ్రీ సున్నయ్య, శ్రీ కేసవరావు మొదలగువారు ప్రసంగించిన తరువాత మంత్రిగారు సమాధానంతో చర్చ ముగిసింది

ఇళ్ల స్థలం కోసం డిపాజిట్ సొమ్ము

కర్నూలు, ఆగస్టు 17

విజయవాడ తాలూకా ఇల్లప్రోలు హరిజనులు ఇళ్ళస్థలాలకు కంచేళ్ళ కిందట రు 900 లు డిపాజిట్ చేశారని, కాని స్థలం మంజూరు చేయకపోగా డిపాజిట్ చేసిన సొమ్ముకూడ ఇంతవరకు మంజూరు చేయలేదని శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంలో శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు విమర్శించారు

దీనికి ముఖ్యమంత్రి సమాధానంచెబుతూ, ఆసొమ్ము ఇంపీరియల్ బ్యాంకులో 1950 డిసెంబరు 26 వ తేదీన డిపాజిట్ చేశారని, కుటుంబానికి రు 20 వంతున చెల్లించారని తెలియజేశారు 1954 లో ఆ గ్రామం హరిజనులు తమ దరఖాస్తులను ఉపసంహరించుకొన్నారని చెప్పారు డిపాజిట్ సొమ్ము వాపసు చేయడానికై ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు

గ్రామానికి ఇళ్ళస్థలం 1 మైలు కన్నా దూరంలో వుండటం, తదితర కారణాలవల్ల హరిజనులు తమ దరఖాస్తులను ఉపసంహరించుకొన్నట్లు మంత్రి దృష్టికి తేబడింది ఇళ్ళకు స్థలాలు కేటాయించే సందర్భంలో ఇప్పటివున్న జీ ఓలు కొన్ని నిర్బంధాలు విధిస్తున్నాయనీ, వీనిని సవరించడానికి ప్రయత్నాలు జరగాలని సభ్యులు కోరారు

ముఖ్యమంత్రి దీర్ఘం కల్పించుకొని హరిజనుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కార చర్చలోకి వస్తున్నది దీనిని చర్చ లోకి రాకుండా భేషేజుగ్గా ఏమైనా వుందా? అని ప్రశ్నించారు

శ్రీ పిల్లలమర్రి ఒక అరగంట వ్యవధినిస్తే అలాగే చేస్తాం. (వి వి)

ప్రధాని ఎర్రకోట ప్రసంగం

రాజ్యసభ హక్కులకు భంగం కలిగించినదని శ్రీ భూపేష్‌గుప్త విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 16

రాజ్యసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేష్ గుప్త స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఎర్రకోటపై నుండి ప్రధాని నెహ్రూగారు చేసిన ప్రసంగంలోని కొన్ని అంశాలు సభాహక్కులకు భంగం కలిగించుతున్నవని తన అభ్యంతరాన్ని తెలపడం జరిగింది

రాష్ట్రాల పునర్నిర్మాణంపై లోక్ సభదీసిన నిర్ణయం పార్లమెంటు నిర్ణయంగా ఆయన ప్రకటించి రాజ్యసభ వారి హక్కులకు తీవ్రమైన భంగాన్ని కలిగించ

పలుతావుల్లో స్వాతంత్ర్య దినోత్సవ సభలు

విజయవాడ, ఆగస్టు 16

విజయవాడ సత్యనారాయణపురం లైబ్రరీకట్ట స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో శ్రీ జటావల్లభుల పురుషోత్తం ఎం ఏ గారి అధ్యక్షతన సభజరిగింది

సభలో శ్రీయుతులు పి వి సుబ్బారావు బి ఎ, బి ఎల్, (పి ఎస్) కంభంపాటి సత్యనారాయణ ఎం ఎ, జి వి కొండయ్య (పి ఎస్ పి) ఎస్ కాశీ విశ్వేశ్వరశర్మ బి ఎ, (జనసంఘం) గార్లు ఉపన్యసించిరి

ఏలూరు

ఏలూరులో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన వివిధ వార్డులలో ఎర్రజెండా, జాతీయజెండాల ఎగురవేయబడ్డాయి.

సాయంత్రం 6 గంటలకు పట్టణ కమ్యూనిస్టు కమిటీ యాజమాన్యాన కళాక్షేత్రంలో బహిరంగ సభ జరిగింది. సభకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ రంభా వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు శ్రీ అత్తులూరి సత్యేశ్వరరావు, శ్రీ ఆకుల సుబ్బారావుగార్లు జాతీయస్వాతంత్ర్య ప్రాముఖ్యతను గురించి విపులంగా మాట్లాడారు శ్రీ వెంకటప్పయ్యగారు అభినందనలతో సభ ముగించబడింది.

కాంగ్రెసు ఆధ్వర్యాన వుదయం ప్రభాతభేరీలు, సాయంత్రం ఊరేగింపు బహిరంగసభ జరుపబడింది

వెంట్రప్రగడ

కృష్ణాజిల్లా వెంట్రప్రగడలోని శాంతిగ్రంథాలయకమిటీ ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడింది శ్రీ శాట్రగడ్డ పద్మనాభంగారు జాతీయజండా ఎగురవేశారు తర్వాత కుమారి ఉదయశ్రీ జనగణమనగీతాన్ని పాడింది, శ్రీ కొప్పరాజు సుబ్బారావు తదితరులు ఆగస్టు 15 విశిష్టతనుగురించి ప్రసంగించారు

ఈడుపుగల్లు

ఈశ్వరగల్లు బోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ సుబ్బారావుగారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జాతీయ జెండా ఎగురవేశారు తర్వాత బాలికలు వందేమాతర్న గీతాలాపన చేశారు. ఆగస్టు 15 / సూముఖ్యతను గురించి పలువురు వివరించారు.

స్థానిక ట్యుటోరియల్ కాలేజి విద్యార్థులు కూడ నిన్న స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు ప్రిన్సిపాల్ శ్రీ డి సూర్యరావుగారు, విద్యార్థులు కొండరు ఆగస్టు 15 ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు

యర్రగొండపాలెం

కర్నూలుజిల్లా యర్రగొండపాలెం గుమాజాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన త్రిపురాంతకము గ్రామంలో గ్రామపెద్దల శిక్షణ శిబిరము బాల్గురోజుల పాటు నిర్వహించబడింది. శిబిరమునకు శ్రీ ఎత్కూరి రామయ్యగారు ప్రారంభోత్సవంచేశారు రైతుసంఘ నాయకులు శ్రీ కేవిసిని యోగయ్యగారు ప్రసంగించారు

విజయవాడ

జాతీయ జీవితధీమా కార్పొరేషను కాలాకు బందరు డివిజను స్పెషల్ ఆఫీసరు హోదాలో శ్రీ వి వెంకటాచలంగారు ఆగస్టు 10 వ తేదీన విజయవాడవచ్చి, ఇచ్చటవున్న వివిధ బ్రాంచీలను తనిఖీచేశారు

'పునాస పంటలకు శిస్తు మాఫీ ఇవ్వాలి'

వరంగలుజిల్లా రైతు సంఘం విజ్ఞప్తి

హనుమకొండ, ఆగస్టు 13

వరంగలు జిల్లాలో అతివృష్టివల్ల పునాసపంటలు దెబ్బతిన్నాయని, అందువల్ల పునాసపంటకు శిస్తుమాఫీ ఇవ్వాలని జిల్లారైతుసంఘం కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు పాఖాల తాలూకా చినరావుపేటలో ఈ సమావేశంజరిగింది

జిల్లాలో తెగిపోయిన డెబ్బయి మంటలను వెంటనే మరమ్మతు చేయించాలని ప్రతి రెవిన్యూ ఫిర్కా కనాలను చౌకధరాలాల పెట్టాలని కోరారు. ప్రతి రెవిన్యూ ఫిర్కాలో పశుసంరక్షణకు చికిత్స జేసేటందుకై ఒక కాంపౌండరును నియమించాలన్నారు తాలూకా కేంద్రంలో మంచుల నిల్వ చేయాలన్నారు

జిల్లాలో పాఖాల చెరువు, రామప్ప చెరువు, లక్నారం చెరువులు పెద్దవి వీటికింద కాలువల మరమ్మతుకై ప్రభుత్వం 18 లక్షల రూపాయల మంజూరు జేసింది వీటి పనులు సరిగా కాకుండా వెంటనే కాలువలు, తూములు నిర్మించాలని అవసరమైన చోట్ల కాలువలపై కంకెనలు కట్టాలని జేసీకి తీర్మానంలో కోరారు

లావునీ భూముల దరఖాస్తులు

పునర్విచారించాలని విజ్ఞప్తి

హుజూర్‌నగరం, ఆగస్టు 14

హుజూర్ నగరం తాలూకాలో లావునీభూములపై పట్టాహక్కులు కల్పించేందుకు దాఖలు చేయాల్సిన దరఖాస్తుల గడువు దాటిపోయినట్లు స్థానిక రెవెన్యూ అధికారులు ప్రకటించటాన్ని ఖండిస్తూ తాలూకా రైతు నాయకులు శ్రీ డి నారాయణరావుగారు ఇలా ప్రకటిస్తున్నారు.

హుజూర్‌నగరం తాలూకాలో దాదాపు 10-15 సంవత్సరములనుండి అనేకమంది బీదప్రజలు కొన్ని వేల ఎకరములు, బంచరాయి పొరంబోకు భూములను సేద్యంచేస్తూ అనేకసార్లు పట్టాలకొరకు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నారు ఫలితంగా ప్రభుత్వం కొన్ని సడలింపులతో, మరికొన్ని మరతులతో పట్టాలు ఇవ్వవలసిందిగా ఆర్డర్లు జారీచేసింది. ఈ ఉత్తర్వులను పురస్కరించుకొని దాదాపు 900 ల దరఖాస్తులు దాఖలయాయి

పై ఉత్తర్వులు వచ్చి సంవత్సరమైనా తిరగలేదు అప్పుడే పట్టా లివ్వటం ఆపవలసిందిగా ప్రభుత్వం ఆర్డర్లుపంపినట్లు అధికారుల చెబుతున్నారు దీన్ని కాలంనుండి లావునీభూములపై సాగు చేస్తూన్న అనేకమంది, ఇంకా దరఖాస్తులు పెట్టుకోవలసివుంది ఇట్టి పరిస్థితుల్లో పై ఆర్డర్లు పంపడం చాలా అన్యాయం కనుక ప్రభుత్వం యీ విషయమై పునరాలోచించాలని కోరుతున్నాను

అ మెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో ప్రధాని నెహ్రూ ముఖాముఖి సంప్రతింపులు ఈ సంవత్సరాంతం లోపల సాధ్యం కావచ్చేనని వాషింగ్టన్ దౌత్యవర్గాలు భావిస్తున్నాయి

ధాన్యం చౌకడిపోలు

తెరవాలని మధిర తాలూకా రైతుసంఘ నాయకుని విజ్ఞప్తి

మధిర, ఆగస్టు 16

మధిర తాలూకా రైతుసంఘ సమావేశం కార్యదర్శి శ్రీ నూరారపుల జానకి రామయ్యగారిలా ప్రకటిస్తున్నారు

గత రెండు మాసాలనుంచి విపరీతమైన వర్షాలవల్ల రైతాంగము ఎనలేని నష్టాలకుగురి అయ్యారని పునాసపంటలు పుచ్చ, పెసర, కంద నష్టపడ్డాయి పెసర పూర్తిగా పాడైపోయింది ధాన్య పుష్కలరలు ఇతరవస్తువుల ధరలు దినదినము పెరుగుతూవున్నవి ప్రభుత్వము ధరల స్థిరీకరణకు చౌకడిపోలు పెట్టి ధాన్యము అమ్మించుటకు ఇంతవరకు పూనుకున్నట్లు కనిపించదు. అందువల్ల ప్రభుత్వము పై పరిస్థితులను దృష్టియందుంచుకొని వెంటనే చౌకడిపోలు తెరవాలని కోరుతున్నాను

వెంకటగిరి

నెల్లూరుజిల్లా వెంకటగిరి తాలూకాలో నిర్బంధశిస్తు వసూళ్ళు ఆపుచేయించాలని కోరుతూ వెంకటగిరి పట్టణంలో ఇటీవల బహిరంగసభ జరిగింది సభకు శ్రీ జి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు ఉపన్యాసాల అనంతరం తాలూకాలో నిర్బంధ శిస్తు వసూళ్ళు ఆపుచేయించాలని చౌకడిపోలు యేర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేసారు పై తీర్మానాలను జిల్లా కలెక్టరుకు తంతి ద్వారా తెలియపరచారు

హైద్రాబాదు గుమాస్తాల సంఘం ఎన్నికలు

హైద్రాబాదు, ఆగస్టు 16

హైద్రాబాదు నగర గుమస్తాల సంఘం ఎన్నికలు రాష్ట్ర గుమస్తాల సంఘ కార్యదర్శి శ్రీ బాలిరెడ్డిగారి అధ్యక్షతన జరిగాయి

అధ్యక్షుడు శ్రీ మహేంద్ర శాస్త్రి, ఉపాధ్యక్షుడు శ్రీ అమరశెట్టి నారాయణస్వామి, కార్యదర్శి శ్రీ పి శ్రీనివాసు, సహాయ కార్యదర్శులు శ్రీ కె రామచంద్రన్, ఎల్లమయ్యగారలు కార్యనిర్వాహక వర్గానికి, మరి 15 మందిని కార్యవర్గ సభ్యులుగానూ ఎన్నుకున్నారు

ప్రభుత్వ కమిటీలలో ప్రాతినిధ్యం

వెనుకబడిన జాతుల సంఘం విజ్ఞప్తి

విశాఖ, ఆగస్టు 15

విశాఖజిల్లా గాంధిగ్రామ వెనుకబడినజాతుల మహాజనసభ శ్రీ గొర్తి వీరబ్రహ్మంగారి అధ్యక్షతన 12 వ తేదీన గాంధిగ్రామములో జరిగింది. జిల్లా కార్యవర్గసభ్యులతో పాటు అనేకమంది కార్యకర్తలు, సభ్యులు హాజరైరి.

ప్రభుత్వ కమిటీలలో, సెలక్షను కమిటీలలో ఆంధ్రులకు అందులో ముఖ్యంగా వెనుకబడినజాతులవారికి ప్రాతినిధ్యము యివ్వాలని కోరారు

జిల్లా వెనుకబడిన జాతుల సంఘ అధ్యక్షులు శ్రీ గొర్తి వీరబ్రహ్మంగారు, ఉపాధ్యక్షులు శ్రీ అత్తిలి వెంకట్రావుగారు, ప్రధాన కార్యదర్శి శ్రీ గాజాల రాధాకృష్ణయ్యగార్లు జిల్లా కలక్టరును కలసి ప్రస్తుత జిల్లా బోర్డు సలహా సంఘములో యున్న ఖాళీకి సంఘ ప్రతినిధినొకరిని నియమించేందుకు సంప్రదించవల్సిందిగా తీర్మానించారు శ్రీమతి ఎం రాజేశ్వరమ్మగారి కుదిపలుకులతో సభముగిసింది

మాటూరు పేటలో గ్రంథాలయ స్థాపన

విజయవాడ, ఆగస్టు 16

మధిర తాలూకా మాటూరుపేటలో ఈ నెల 18 వ తేదీన గ్రంథాలయం స్థాపించ బడింది

శ్రీ బోడెద్ల కోటయ్య, విశాలాంధ్ర సహాయ సంపాదకులు శ్రీ మాటూరు నాగభూషణరావు, ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఈశ్వరరావుగారలు ప్రసంగించిన అనంతరం ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది

అధ్యక్షులు బోడెద్ల కోటయ్య, కార్యదర్శి కొమ్మినేని వెంకటేశ్వర్లు, కోశాధికారి గడ్డం నరసింహారావు (విద్యార్థి) గారలు మరి ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు

పట్టెడ్ నదికి ఫిరోజ్‌పూర్ వద్ద 80 మైళ్ళ పొడుగున కరకట్ట పోయడానికి నిర్ణయించారు

గుంటూరుజిల్లా వ్యవసాయ కూలీ కార్యకర్తల పాఠశాల

82 మంది విద్యార్థులతో ప్రారంభం

ఎడ్లపల్లి, ఆగస్టు 16

గుంటూరుజిల్లా వ్యవసాయ కూలీ కార్యకర్తల పాఠశాల నిన్న ఇక్కడ ప్రారంభమైంది. జిల్లా నలుమూలల నుండి మొత్తం 82 మంది వ్యవసాయ కూలీ కార్యకర్తలు పాఠశాలకు వచ్చారు

ప్రారంభసభలో శ్రీ మోటూరి హనుమంతరావుగారు అంతర్జాతీయంగాను, జాతీయంగాను జరుగుతున్న గొప్ప మార్పులనుగూర్చి వివరించారు ముఖ్యంగా ప్రభుత్వ విధానాలగూర్చి వాటిఎడల వ్యవసాయకూలీలు అవలంబించ వలసిన వైఖరినిగూర్చి చెప్పారు

శ్రీయుతులు మాకినేని బసవపున్నయ్య, చలసాని వాసుదేవరావు, గుంటూరు బాపనయ్య, కంభంపాటి సత్యనారాయణగార్లు వ్యవసాయ సమస్యలు, సంఘనిర్మాణం మొదలగు సమస్యలపై పాఠాలు తీసుకుంటూవున్నారు ఇంకా 20 మంది కార్యకర్తలు పాఠశాలకు హాజరు కావలసివున్నారు

వెంకటగిరి

నెల్లూరుజిల్లా వెంకటగిరి తాలూకాలో నిర్బంధశిస్తు వసూళ్ళు ఆపుచేయించాలని కోరుతూ వెంకటగిరి పట్టణంలో ఇటీవల బహిరంగసభ జరిగింది సభకు శ్రీ జి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు ఉపన్యాసాల అనంతరం తాలూకాలో నిర్బంధ శిస్తు వసూళ్ళు ఆపుచేయించాలని చౌకడిపోలు యేర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేసారు పై తీర్మానాలను జిల్లా కలెక్టరుకు తంతి ద్వారా తెలియపరచారు

రాజుకాల్వకు గండిపడి 4 పేల ఎకరాలలో పైర్లు నష్టం

కాలువ మరమ్మతుకు వెంటనే పూనుకోవాలని రేపల్లెతాలూకా కమ్యూనిస్టు కమిటీ అభ్యర్థన

రేపల్లె, ఆగస్టు 16

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా కమ్యూనిస్టుకమిటీ సమావేశం ఈ నెల 10 వ తేదీనుండి 18 వరకు జరిగింది జిల్లా సెక్రటేరియట్ సభ్యులు శ్రీ కొరిటాల సత్యనారాయణగారు హాజరయ్యారు తాలూకా పార్టీకార్యదర్శి శ్రీ పమిడిముక్కల లక్ష్మణరావుపార్టీ నిర్మాణం, ప్రజాసంఘాలలో పార్టీ కార్యకలాపాలపై నివేదిక సమర్పించారు

చర్చల అనంతరం ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి

—కృష్ణానది వరదల యూలంగా అడవిపాలెంలాకుదిగువమాజాలాల్వకు పెద్దగండిపడి వరిపంటకు పూర్తిగా దెబ్బతగిలింది రైతుసంఘ కార్యకర్తలు గుంటూరు జిల్లా కలెక్టరు గారికి యీవిషయమై తెలియజేయటం జరిగింది

ఈ గండి పూడ్చింది శాశ్వతరక్షణ కల్గజేయవలసిందిగా తాలూకా రైతు నాయకులు శ్రీ ముత్తిరెడ్డి, శ్రీరాములు గారి నాయకత్వాన 200 మంది రైతులు కలెక్టరుగారి వద్దకు రాయబారం వెళ్ళి వాస్తవ పరిస్థితిని వివరించినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగస్తులు వాస్తవపరిస్థితిని గమనించే స్థితిలో లేకపోవటం శోచనీయంగా వుంది. ఈ గండి మూలంగా రేపల్లె తాలూకాలోని చోడాయపాలెం, కొచనపూడి ఫిర్కా గ్రామాలైన లంకపేణిదిబ్బ, పెళ్ళగుంటు, గంగడిపాలెం, అడవిపాలెం, పోటుమెరక, కైతేపల్లి, సింగుపాలెం, పిరాట్లంక, తుమ్మల, అడవుల దీవి, గుడ్డకాయలంక, అప్పాపురం, గురువాధపాలెం మొదలైన గ్రామాలకు చెందిన 4000 యకరముల భూమి మునిగిపోయి వరిపంట నష్టపడింది అందువల్ల ప్రభుత్వం ప్రజాసంఘాలు, ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటుజేసి, రాజుకాల్వకుపడిన గండిని వెంటనే మరమ్మతుచేయించి, భవిష్యత్తులో వరదల మూలంగా నష్టపడకుండా శాశ్వత రక్షణకు తగిన ఏర్పాట్లు చేయించాలని కోరారు.

—ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలను విలీనంచేసి ఆంధ్ర ప్రదేశ్‌గా రూపొంది ముప్పుకోటి ప్రజల జాతీయ వాంఛ యీడేరిన తరుణ సమయంలో తెలుగు ప్రజల జాతీయవాంఛ కొరకు పోరాడిన వీరులందరికీ జైళ్లలోప్రభుత్వం తూండటం సహించరానిది. ఈనాటికి హైదరాబాదు జైళ్ళలో యున్న 49 మంది తెలంగాణా రైతు, కూలీ నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరుచున్నాం

—మహారాష్ట్ర, గుజరాతీ ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ద్విభాషా రాష్ట్రాన్ని ఏర్పాటుచేయుటకు పూనుకొన్న ప్రభుత్వ చర్యను, కాల్పులను ఖండిస్తూ ప్రజలపై నిష్కారణహింసగా పోలీసులు జరుపుచున్న కాల్పులపై బహిరంగ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేసారు ఈ మహాపోరాటంలో గుజరాతీ ప్రజలు ప్రదర్శించుచున్న త్యాగాన్ని పట్టుదలను ప్రశంసిస్తూనూ ఈ పోరాటంలో మరణించిన వీరులకు జోహార్లర్పించారు

—భూసంస్కరణల విషయంలో శ్రీ లక్కరాజు సుబ్బారావు కమిటీ ప్రభుత్వానికి అందజేసిన రిపోర్టు చాలా అభివృద్ధి నిరోధకంగా యున్నదనియూ, ఆ రిపోర్టును ప్రభుత్వం త్రోసి రాజని తెలంగాణాలో ప్రభుత్వం తెచ్చిన భూసంస్కరణల మేరకైనా ఆంధ్ర ప్రభుత్వం భూసంస్కరణలు ప్రవేశపెట్టాలనియూ, ఈ విషయంలో రాజకీయ అభిప్రాయభేదాలు మాని బహుముఖ నిర్మాణానికి అన్నిపార్టీలు, గ్రూపులు, వ్యక్తులు ముందుకురావాలని విజ్ఞప్తి చేసారు.

— రేపల్లెతాలూకా ఇంకా వెనుకబడిన ప్రాంతంగానే యున్నది ఈ తాలూకాలోని బోడాయపాలెం, కుచనపూడి, పెద్దపట్లపూడి ఫిర్కాలు ఎలాంటి పారిశ్రామిక అభివృద్ధిలేకుండా వెనుకబడియున్నాయి కాబట్టి రేపల్లె తాలూకాలోని పై మూడు ఫిర్కాలను ఒక సమాజవికాస కేంద్రంగా ఏర్పరచి అభివృద్ధికరిగినపథకం తయారు చేసి అమలు జరిపించాలని కోరారు

— ధాన్యంధరలు విస్తారంగా పెరిగిపోతున్నాయి బస్తా 1 కి రు. 25-8-0 అమ్ముకూడా యున్నది వరదలమూలంగా పొలాలు నష్టపోయినందు వల్ల ధాన్యంధరలు ఇంకా పెరిగేసూచనలు లున్నాయేకాని తగ్గేసూచనలులేవు

చేనేత పారిశ్రామిక కళ కనుచ్చేసుజారి తగ్గిపోయింది. కూలిధర పెరిగిపోయింది కుటుంబానికి నెల 18 రు 30 40 ల కంటె రాబడిలేదు వ్యవసాయ కూలీల పరిస్థితికూడ అధ్వాన్నంగా యున్నాయి వరదలమూలంగా బోడాయిపాలెం, కొచనపూడి ఫిర్కాలలో 4900 యకరములు పూడిపోవుటవల్ల అప్పులు పుట్టే స్థితిలేదు

అందువల్ల ప్రభుత్వం వెంటనే వరదబాధిత ప్రాంతంలోను, చేనేత మెండలను కేంద్రాలలోను వెంటనే చౌకడిపోలు స్థాపించి పేదప్రజలను ఆదుకోవాలనీ, లేనియెడల విషమపరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి యుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ఇందుపల్లి గ్రామ కమ్యూనిస్టు కమిటీ సమావేశం జిల్లాకమిటీవల్ల జరిగింది, వర్షాల అనంతరం ద్విభాషారాష్ట్రి వాదనలను ఉపసంహరించుకొని భాషారాష్ట్రాలను యేర్పరచాలనీ, బొంబాయితో కూడిన మహారాష్ట్రాన్ని నిర్మించాలనీ, చౌకడిపోలు యేర్పాటుచేసి పేదలను పస్తులనుండి కాపాడాలనీ కోరుతూ తీర్మానాలు ఆమోదించారు.

హోటల్ పనివారి యిబ్బందులు

నివారించాలని కడప హోటల్ పనివారిసభ తీర్మానం

కడప, ఆగస్టు 18

కడప పట్టణ హోటల్ పనివారి సంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ కె మాధవకృష్ణగారు అధ్యక్షత వహించారు కార్యవర్గ సభ్యులు ఆహ్వానితులు 26 మంది సభకు హాజరయ్యారు హోటల్ పనివారికి జరుగుతూన్న అన్యాయాలను వివరిస్తూ పలువురు మాట్లాడారు అనంతరం క్రింది తీర్మానాలు ఆమోదించ బడినవి

—హోటల్ కార్మికుల అనుభవిస్తున్న యాతనలను గురించి వివరమైన రిపోర్టు తయారుచేసి యూనియన్ ద్వారా యజమానులతో సంప్రదించాలి

—కార్మికులచే 10 గంటల నుండి 15 గంటలకరకు పనిచేయించే చట్టవిరుద్ధమైన, అన్యాయమైన పద్ధతిని తొలగించి 8 గంటలపని విధానాన్ని అమలుపరచేందుకు ప్రభుత్వంద్వారా కట్టి కృషి చెయ్యాలి

—1955-56 సంవత్సరానికి బోనస్‌లు యివ్వాలని యజమానులను డిమాండు చేయాలి

—ఎక్కువ పనిచేయించుకుంటూ తక్కువ జీతాలిస్తున్న యజమానులను, ఎక్కువపనికి, సర్వీసుకలిగిన కార్మికులకు జీతాలెక్కువ యివ్వాలని కోరాలి

—అన్ని హోటళ్ళలో పనిచేయు కార్మికులకుకూడే హారాంతపు సెలవులు మంజూరు చెయ్యాలి

శ్రీ పి సి సుబ్బయ్య

మదనపల్లి మునిసిపలు వైస్ చైర్మన్

పల్లామల్లి బోర్డు ఎన్నికల ఫలితాలు

పోటీలేకుండా అయిదుగురు కమ్యూనిస్టు అభ్యర్థుల ఎన్నిక

మల్లాపల్లి, ఆగస్టు 15

ఓంగోలు తాలూకా పల్లామల్లి పంచాయితీ బోర్డుకు ఈ దినుక పోలైన్న సభ్యులు పోటీలేకుండా ఎన్నికయ్యారు వీరిలో అయిదుగురు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు

శ్రీయుతులు కోటి రామయ్య (క) అన్నమనేని చింతిరయ్య (క) పల్లెపు శేషయ్య (క) మాట్లూరి అయ్యన్న (క) పెరికల రాగయ్య (క) ఆకుల పూడి శేషరామయ్య (కాం) రామపాని కొండయ్య (క)

నల్లూరుపాలెం

గుంటూరుజిల్లా నల్లూరుపాలెం పంచాయితీ బోర్డు ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు నలుగురు, పార్టీ బలపరచిన అభ్యర్థి ఇంకొకరు గెలుపొందారు

కొత్తలపర్రు

పశ్చిమ గోదావరిజిల్లా కణుపర్తి తాలూకా కొత్తలపర్రు గ్రామ కమ్యూనిస్టుకమిటీ యూనియన్ శాఖ ఈ నెల 12 న బహిరంగసభ జరిగింది శ్రీ ఆకుల శేషారావుగారు అధ్యక్షత వహించారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారపన్నుల విధానాన్ని విమర్శిస్తూ శ్రీ యస్. ఆర్ చాట్ల సభలో ఉపన్యసించారు. అనంతరం గ్రామ గ్రామాన చౌకడిపోలు యేర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించారు సర్వాపురం బ్రాహ్మణులు బుర్రకథ చెప్పారు.

సభలు సమావేశాలు

ఖమ్మంజిల్లా మధిర తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఈ నెల 24, 25, 26 తేదీలందు గొల్లపాడు గ్రామంలో జరుగుతుంది అనుబంధ ఎన్నికలకు సంబంధించిన ముఖ్య విషయాలు ఈ సమావేశంలో చర్చకు రానున్నట్లు తెలుస్తున్నది

పత్తిపల్లి బ్రాంచి ఐ యల్ టి డి కంపెనీ కార్మికుల యూనియన్ ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 21 వ తేదీన శ్రీ కె యల్ నరసింహం (ఎం పి) గారి అధ్యక్షతన ఉదయం 8 గంటలకు కంపెనీవద్ద ఒకగుర్తుండి

గుండె దగ్గు శమనమునకు పెప్స్‌ను సేవించుడు

దగ్గులు, జలుబులు, గొంతు నొప్పులు రొమ్ము పడిరాములు ఇన్ఫ్లుయంజా ప్రమాదకరములు, పెప్స్‌తో మనీలేవ కవకమును కొనగించి వేయుడు పెప్స్‌లోని శమనకర ఔషధ సారములు త్వరగా దగ్గులను ఆపును మంటతో గూడిన వాపును రహిత మొనర్చును ప్రమాదకర క్రిములను దంపును ఊపిరితిత్తులను గొంతును శమనపర్చును డాక్టర్లు పెప్సను శిఫారసు చేసియున్నారు పిల్లలు పెదలు కూడ సేవించ వచ్చును ఇండి పోవికర ఓషధుల శేవు

PEPS

పెప్స్

గొంతు మరియు గుండెకు ఆందోళనకర విక్షలు

PPY-42-TBL

పోలీసేతరుల్లు దాదా & కో, 86 నైనియప్ప నాయకన్ వీధి మద్రాసు-3

చిట్ టెండరు నోటీసు

అనంతపురం డిస్ట్రిక్ట్ కలెక్టర్ వారి ఆర్డరు ప్రకారం ఇన్‌స్పెక్టరుకు, ఇద్దరు హెడ్ కాన్‌స్టేబిల్సుకు, 29 మంది పోలీస్ కాన్‌స్టేబుల్సుకు నివాస గృహములు నిర్మించే పనికి సీలుచేసిన టెండర్లు 22-8-56 సా 3 గంటలకరకు అనంతపురం సర్కిల్, పి డబ్ల్యు డి సూపరింటెండింగ్ యింజనీరుకు అనంతపురంలో ఆఫీసు పనివేళల్లో లాగున కోరబడుచున్నవి.

2 టెండరు వివరములు, ప్లానులతో నిర్ణీతఫారములు, షెడ్యూళ్ళు కచ్చితమైన రూపాయకు 0-0-8 వంతున్న అమ్ముకం పన్ను కలుపుకొని 8-2-0 చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) 15-8-56 నుండి 20-8-56 వరకు ఆఫీసురోజులలో దరఖాస్తు మీద సూపరింటెండింగ్ యింజనీర్ ఆఫీసు పనివేళలనుండి పొందవచ్చును.

3 పదవ తేదీ తరువాత వచ్చు దరఖాస్తులు నిరాకరింపబడును

4 టెండరులో చెల్లించవలసిన ధరావతు సొమ్ము రు. 4,000/-

5. కాంట్రాక్టు పీరియడ్ రు. 4,000/-

6 కంట్రాక్టు ఫారములు ఎల్. ఎస్

7 పని పూర్తిచేయవలసిన కాలపరిమితి 7 నెలలు

(సం) ఎం ఇ హాప్సేన్,
సూపరింటెండింగ్ యింజనీరు,
అనంతపురం సర్కిల్, అనంతపురం.

రేడియో

ఆగస్టు 19 ఆదివారము

విజయవాడ

ఉదయం 7-15 గీతమంజరి- ఆర్. బాలసరస్వతీదేవి, టి సూర్యకుమారి, ఎస్ వరలక్ష్మి, ఎస్ ఎస్. రామారావు, ఎమ్. సౌమిత్రి, 7-30 టి.ఆర్. మహాలింగం వేణువు, 8-15 ఎ. యం ఆర్ వాద్యబృందము, 8-30 బౌద్ధ సారస్వత ఛాయలు : లలితవిస్తార. రూపకము, 1-0 గీతావళి, 1-30 జాతి సుధ, 2-0 సుగమసంగీత్, 2-15 అమృత విడుపు, 3-0 సంతాపం - తమిళ సంక్షిప్తశబ్దచిత్రము, 5-30 పూర్ణకుంభ 6-15 వీరగాథ - రాణీసంయుక్త బుర్రకథ, 7-0 (తె శా), 7-15 వీరగాథ రాణీసంయుక్త (రాయలభాగం) 7-30 గీతావళి : ఎ. శ్రీనివాస్; 7-45 ఉభయకుశలోపరి, 8-0 సంకీర్తనల, 8-45 ఫిల్మ్‌గీతాలు - ప్రమీల సాల, సుమన్‌హాంప, పి. జి. కృష్ణమేనన్, టి సూర్యకుమారి, లతామంగేష్కర్, అమీర్‌ఖాన్, డి వి కలూపాల్కర్; 9-15 గీతావళి ఎ. శ్రీనివాస్; 9-30 రసమయి - సారస్వతం, శుక్రత్రి, 9-45 కబుర్లు; 10-0 సమాప్తి

మద్రాసు

ఉదయం 7-15 నాదస్వరం 7-30 పాపాయిలర్ (తమిళము), 8-15 పాన్నాణం - రూపకము (మలయాళము), 8-30 బౌద్ధసారస్వతఛాయలు లలితవిస్తార (రూపకము), 8-45 పర్వతాప వాణి (కన్నడము), 1-0 ఎ. వి, ఆర్ వాద్యబృందం, 1-40 గీతమాలిక ఎస్ ఎల్ నాగవరధ్వని, వైలయంతీ మాల, సుప్రీతిఘోష్, 2-0 వేణువు, 2-15 అమృతవిడుపు-నిర్వహణ జాన్‌పత్రి రాఘవరావు, 3-0 సంతాపం - తమిళ సంక్షిప్తశబ్దచిత్రము, 5-30 పూర్ణకుంభ 6-15 వీరగాథ - రాణీసంయుక్త బుర్రకథ, 7-0 (తె శా), 7-15 వీరగాథ రాణీసంయుక్త (రాయలభాగం), 7-30 వదుడు తపాల్‌పెట్టి, 7-45 వేణువు, 9-30 రసమయి, 9-45 పోరనపాటలు, 10-30 సమాప్తి

గుజరాతీల అభిమతాన్ననుసరించి మహాగుజరాత్‌ను ఏర్పరచండి

రాష్ట్రాలబిల్లుపై రాజ్యసభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గోవిందన్ నాయర్ అభ్యర్థన

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 16

గుజరాతీప్రజలు ఇప్పుడు మహాగుజరాత్ నిర్మాణం ఒక్కటే కోరుతున్నారనీ బొంబాయి సమస్యగురించి వారికిప్పుడు పట్టనేపట్టడం లేదనీ, మహారాష్ట్రులకు ఆ నగరం వదలివేయాలనేవారు భావించుతున్నారనీ ఇటీవల అహమ్మదాబాద్ వెళ్ళి వచ్చిన కమ్యూనిస్టు సభ్యుడు గోవిందన్ నాయర్ నేడు రాజ్యసభలో మాట్లాడుతూ తెలియజేశారు.

"అక్కడ ఏమని భావిస్తున్నారో సంప్రదించారా? లేదు అహమ్మదాబాద్‌లో ఏమి జరుగుతోందో ఇక్కడ కూచుని మీరు తీర్పులు యిస్తున్నారు"

అంతకుముందు కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె యస్ హెగ్డే (మద్రాసు) మాట్లాడుతూ రాష్ట్రాల బిల్లుపై జరిగిన చర్చలో అందరిదృష్టీ బొంబాయి సమస్యపై కేంద్రీకరించబడటంతో తతిమ్మా సమస్యలన్నీ అడుగున పడిపోయాయన్నారు. తత్ఫలితంగా కాసరగోడ్ తాలూకా సమస్యను సరిగా నిర్ణయించలేదన్నారు. ఆ తాలూకాలో చంద్రగిరి పరిధి దక్షిణానవున్న భాగాన్ని మాత్రమే కేరళకు యివ్వాలన్నారు.

నవాబ్ అహమ్మద్ (కాంగ్రెస్-యు పి) మైనారిటీ వర్గాల భాషల సంరక్షణకు సంబంధించిన బాధ్యతలను కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని కోరారు.

శ్రీమతి చంద్రావతి లఖన్‌పాల్ (కాంగ్రెసు-యు పి) మాట్లాడుతూ పంజాబు సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించలేదన్నారు. పంజాబును ద్విభాషా రాష్ట్రంగా చేయాలని ఆమె సూచించారు.

(కమ్యూనిస్టు - హైదరాబాద్) మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టకోసం పెనుగులాడటం మానివేసి ప్రజల అభిమతాన్ని మన్నించి బొంబాయి ద్విభాషారాష్ట్రి నిర్ణయాన్ని మార్చుకొని మహాగుజరాత్‌ను వేరేరాష్ట్రంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు.

దేశంలో ఉర్దూ చాలమందికి మాతృభాషగా వున్నప్పటికీ దానిపట్ల ప్రభుత్వం పక్షపాతాన్ని ప్రదర్శించుతున్నదని ఆయనవిమర్శించారు. ఉర్దూభాషకు కేంద్రమైన ఉత్తర ప్రదేశ్‌లో సహితం దానిని రాష్ట్రంలోని రాజభాషల్లో ఒకటిగా గుర్తించక పోవడంలోచదివేయబడుతున్నారు.

ప్రొఫెసర్ ఎ ఆర్ వాడియా (జనసంఘ్-బొంబాయి) బొంబాయి ద్విభాషా రాష్ట్రి నిర్ణయాన్ని మెచ్చుకొన్నారు. అహమ్మదాబాద్‌పౌరుల పార్లమెంటు నిర్ణయాన్ని శిరసావహించాలన్నారు.

మైనారిటీల భాషల సంరక్షణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే స్వీకరించాలన్నారు.

శ్రీ కేశవసందన్ రాయణ (కాంగ్రెసు-బొంబాయి) బొంబాయి ద్విభాషారాష్ట్రి నిర్ణయానికి శాసనసంతోషించాలన్నారు.

ప్రతిష్టకు పెనుగులాడవద్దు

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టకోసం పెనుగులాడటం మానివేసి ప్రజల అభిమతాన్ని మన్నించి బొంబాయి ద్విభాషారాష్ట్రి నిర్ణయాన్ని మార్చుకొని మహాగుజరాత్‌ను వేరేరాష్ట్రంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు.

కేరళలో ఉర్దూ చాలమందికి మాతృభాషగా వున్నప్పటికీ దానిపట్ల ప్రభుత్వం పక్షపాతాన్ని ప్రదర్శించుతున్నదని ఆయనవిమర్శించారు. ఉర్దూభాషకు కేంద్రమైన ఉత్తర ప్రదేశ్‌లో సహితం దానిని రాష్ట్రంలోని రాజభాషల్లో ఒకటిగా గుర్తించక పోవడంలోచదివేయబడుతున్నారు.

ప్రొఫెసర్ ఎ ఆర్ వాడియా (జనసంఘ్-బొంబాయి) బొంబాయి ద్విభాషారాష్ట్రి నిర్ణయాన్ని మెచ్చుకొన్నారు. అహమ్మదాబాద్‌పౌరుల పార్లమెంటు నిర్ణయాన్ని శిరసావహించాలన్నారు.

మైనారిటీల భాషల సంరక్షణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే స్వీకరించాలన్నారు.

శ్రీ కేశవసందన్ రాయణ (కాంగ్రెసు-బొంబాయి) బొంబాయి ద్విభాషారాష్ట్రి నిర్ణయానికి శాసనసంతోషించాలన్నారు.

నవాబ్ అహమ్మద్ (కాంగ్రెస్-యు పి) మైనారిటీ వర్గాల భాషల సంరక్షణకు సంబంధించిన బాధ్యతలను కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని కోరారు.

శ్రీమతి చంద్రావతి లఖన్‌పాల్ (కాంగ్రెసు-యు పి) మాట్లాడుతూ పంజాబు సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించలేదన్నారు. పంజాబును ద్విభాషా రాష్ట్రంగా చేయాలని ఆమె సూచించారు.

దేశీయ వైద్యుల రిజిస్ట్రేషన్ బిల్లుకు శాసనసభ ఆమోదం

ఆయుర్వేద కళాశాల, పరిశోధన కేంద్రం స్థాపనకు కృషిచేస్తామని మంత్రి హామీ

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 16

ఆంధ్రలో ఒక ఆయుర్వేద కళాశాలను, ఒక పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని ప్రణాళికశాఖా మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు దేశీయ వైద్యుల రిజిస్ట్రేషన్ బిల్లుపై చర్చకు సమాధానంయిస్తూ అన్నారు. బిల్లును శాసనసభ ఆమోదించింది.

ఆయుర్వేద, యునానీ, హోమియోపతి వైద్యుల రిజిస్ట్రేషన్ బిల్లును నేడు ఆంధ్ర శాసనసభలో చర్చించి ఆమోదించారు. బిల్లు ప్రకారం ఆయుర్వేదానికిఒకబోర్డు, హోమియోపతికి ఇంకొకబోర్డు ఏర్పడుతుంది. ఆయుర్వేద బోర్డులోకి యునానీ, ప్రకృతి, సిద్ధ వైద్యులకు కూడాలంటాయి.

అల్లోపతి వైద్యులు ప్రస్తుతం ఉన్న జనాభా నిష్పత్తిలో లక్ష్యం కాగా గనుక ప్రతి ఫిర్కాకు ఒక వైద్యశాలను ప్రభుత్వం ఏర్పరుస్తుందని శ్రీ కళా వెంకట్రావు గారన్నారు. ఈ ఫిర్కా వైద్యశాలల్లో వైద్య విధానాలు విభక్తత లేకుండా ఆయుర్వేద హోమియోపతి, యూనానీ, అల్లోపతి తదితర వైద్యులందరికీ ఉద్యోగావకాశాలు ఉంటాయి.

బిల్లును ఎక్కువ చర్చ లేకుండానే సభవారు ఆమోదించారు. ప్రజాభిప్రాయం ప్రకారం బిల్లులో కొన్ని సవరణలు చేసినందుకు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ దూర్వాసుల వెంకటసుబ్బారావుగారు అభినందించారు.

ఇటువంటి బిల్లును తీసుకొని వచ్చినందుకు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు హర్షం వెలిబుచ్చారు.

పేలేరు విద్యార్థుల సమ్మె

పీలేరు, ఆగస్టు 16

ఇటీవల హెచ్చించిన ఫీజులకు వ్యతిరేకంగా పీలేరు హైస్కూలు విద్యార్థులు 600 మంది నేడు సమ్మె చేశారు. ఉచిత మాధ్యమిక విద్యను ప్రవేశపెట్టాలనికూడా వీరు కోరారు. (వి వి)

ఆంధ్రలో చిన్నరేవుల అభివృద్ధికి 28లక్షలు

కర్నూలు, ఆగస్టు 16

ఆంధ్రలోని చిన్నరేవుల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం 28 1 లక్షలు కేటాయించిందని విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ గౌతు లచ్చన్న నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

కాకినాడ రేవుకు సంబంధించిన అంచనాలు అందాయని, వాటిని ప్రభుత్వం మంజూరు చేసిందనీ, బందరు, కృష్ణపట్నం, వర్సాపురం వీటినిపట్నం, కళింగపట్నాలకు సంబంధించిన అంచనాలు ఇంకా అందలేదని ఉన్నాయనీ అన్నారు.

ఉప ప్రశ్నకు సమాధానంచెబుతూ గుంటూరుజిల్లాలోని బాడరేవును అభివృద్ధిచేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలియజేశారు.

పాక్ ముస్లిం లీగ్ సంయుక్త కార్యదర్శి అరెస్టు

కరాచీ, ఆగస్టు 16

పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టుతున్నారనే నేరం ఆరోపించి, పాకిస్తాన్ ముస్లింలీగ్ సంయుక్త కార్యదర్శి మంజూర్-ఎ-అలాఖ్‌నూ, మరి 40మందినీ కరాచీ పోలీసులు నేడు అరెస్టు చేశారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో వరద నష్టాలు

65,218 ఎకరాల పంటకు నష్టం, 770 యిళ్లకు దెబ్బ

ఏలూరు, ఆగస్టు 15

ఇటీవల సంభవించిన వరదలవల్ల పశ్చిమ గోదావరి జిల్లాలో మాగాణి, మెట్ట పంటలు మొత్తం 65,218 ఎకరాలు నష్టపడింది. 770 యిళ్ళు కూలిపోయాయి

జూలై, ఆగస్టు నెలల్లో అతివృష్టి వలన జిల్లాలోని ఎర్రకాల్వ, తమ్మిలేరు, తదితరకొండవాగులు పొంగడం వలన, కొల్లేరు ముంపువలన జిల్లాలో అనేకవోట్ల పంటలకు నష్టం సంభవించింది

ఎక్కువ నష్టం కొల్లేరు ముంపు వలన సంభవించింది కాడేపల్లిగూడెం, భీమవరం, ఏలూరు తాలూకాల్లోని సుమారు 40 గ్రామాల్లో, 30,852 ఎకరాలు కొల్లేరు ముంపువలన పూర్తిగా నష్టపడింది.

ఆగస్టు, సెప్టెంబరులలో తిరిగి కొల్లేరు ముంపు వచ్చేపరిస్థితి ఉంది గనుక ఇక్కడ తిరిగిచేయ ఊ ర్జ దం ఇవ్వ పాధ్యంకాదనే చెప్పాలి

వరదల వలన జిల్లాలో 770 యిళ్లు నష్టపడ్డాయి ఒక్క పోలవరంలోనే గోదావరి వరద వలన 594 యిళ్ళు నష్టపడ్డాయి పూర్తిగా కూలిపోతే ఒక్కొక్కయింటికి రు 30/-చొప్పున, కొద్దిగా నష్టపడితే రు 15/- చొప్పున యివ్వడానికి ప్రభుత్వం జిల్లా కెట్టుకు రు 21,500 మంజూరు చేసింది

టెక్కలి ప్రాంతంలో అతివృష్టి

పంటభూములు ముంపు. ప్రభుత్వ సహాయానికై విజ్ఞప్తి

టెక్కలి, ఆగస్టు 17

ఎడతెగని వర్షాలవల్ల టెక్కలి తాలూకాలో ఇజ్జవరం, కాంపాడు, తెలినీలపురం తదితర 15 గ్రామాలకు చెందిన వేలాది పంట భూములు నీట మునిగి పాయ్యాయి రైతులు దిక్కుతోచని పరిస్థితిలోవున్నారు

ప్రభుత్వం అస్సలు పరిహారం యివ్వడానికి ఆయా లని, బాధితులకు సహాయం అందజేయాలని, కిస్తు రాయితీ ఇవ్వాలని, పంటనే నాశనమైపోయి తిరిగిరాలని కాలాలా రైతు సంఘ కార్యదర్శి శ్రీ ఎన్ రామారావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు

గిరిజనులలో రుణబాధ

విచారణకై ఆంధ్రప్రభుత్వంచే ఉపసంఘ నియామకం

కర్నూలు, ఆగస్టు 17

కొండజాతుల ప్రజలలోని రుణబాధ విషయమై పరిశీలన జరిపేందుకు ఆంధ్రప్రభుత్వం కే గురుతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించిందని, స్థానికశాఖలమంత్రి డాక్టర్ యు. విశ్వేశ్వరరావుగారు నేడోక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ డాక్టరు విశ్వేశ్వరరావు గారిలా అన్నారు

"కేటీలు, విశేషాలు అసమర్థిస్టాలను రద్దుచేసినచట్టం అమలు జరుపుండి మినహాయించటానికి ప్రభుత్వం నిశ్చయించింది అసమర్థిస్టాలకు అమ్మే వర్తకులు ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం చేయకుండ ఆశిస్తున్నాను"

నాగార్జున ప్రాజెక్టు కింద ఆయకట్టు

అధికారులతో కూడిన సలహా సంఘ నియామకం

కర్నూలు, ఆగస్టు 17

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద సాగులోకివచ్చే ఆయకట్టు విషయమై సలహాలిచ్చేందుకుగాను నాగార్జున సాగర్ కంట్రోలుబోర్డు, అధికారులతో కూడిన ఒక సంఘాన్ని నియమించిందని, ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

"ఈ సంఘం అవసరమనుకుంటే మరొక ఉపసంఘాన్ని నియమించుకోవచ్చు ఆయకట్టుఅభివృద్ధిసమస్యలు, పాలాలలో జేయవలసిన పంటల విషయం, భూసార సంరక్షణ, అడవుల పెంపకం, రైతులకు సహాయం, కోడ్లనిర్మాణం - ఇత్యాది సమస్యలపై కమిటి నాగార్జున సాగర్ కంట్రోలుబోర్డుకు సలహాలిస్తుంది"

భోపాల్ సమీపంలో భూకంపం

భోపాల్, ఆగస్టు 16

ఇక్కడికి 25 మైళ్ళ దూరంలో వున్న సెహోర్ పట్టణంలో గత ఆదివారం నుండి భూమి కంపిస్తున్నది అయినప్పటికి ఇండ్లకు ఇంతవరకు ఏమీనష్టం జరగలేదని తెలియవచ్చింది.

లండను సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించుకున్నారన్నారు "ఆ ఉద్దేశాలప్రకటన ఒకరకం పొచ్చరికరూపంలోవుంది ఈజిప్టు తప్పనిసరిగా నిరాకరించేరూపంలో ఉంది"అని పెపిలోవ్ విమర్శించారు

ఇంకా యిలా అన్నారు

"సూయెజ్ సమస్యను పరిష్కరించేందుకు జరగబోవే సంప్రతింపుల్లో ఈసమావేశాన్ని తొలి చర్యగా మేము పరిగణిస్తున్నాము

"ఈ సమావేశంలో వ్యక్తమయే అభిప్రాయాలూ, ఇక్కడ జరిగే సమాలోచనలూ ప్రాతిపదికగా తీసుకొని ఈజిప్టు ప్రభుత్వానికీ, ఇందుకు సంబంధించిన అన్నిటి ఇతర దేశాలూ అంగీకార యోగ్యమయిన పరిష్కారాన్ని సాధించేందుకు అందరూ ప్రయత్నించాలి

ఓటింగుపద్ధతి కూడదు

"ఇప్పుడు జరుగుతున్న ఈ సమావేశం చాల పరిమితమయిన, ప్రాథమిక స్వభావంగలది అందువల్ల ఇక్కడ ఓటింగుపద్ధతిని అనుసరించి చిక్కులు తెచ్చిపెట్టడం తుందిలేదు

"సూయెజ్ కాలువపై ఈజిప్టు సార్వభౌమాధికారాలను గుర్తించాలి అనే ప్రాతిపదికపైనే ఆ కాలువలో నౌకల స్వేచ్ఛాయానంగురించి ఆలోచించవలసివుంది అందుకు ఒక అంతర్జాతీయ సమావేశాన్ని జరపడంగురించో, లేక అంతర్జాతీయ స్వభావంగల మరేదయినా పద్ధతినిఅనుసరించడం గురించో ఈ సమావేశంలో ఒక అంగీకారానికి రాకడానికి అన్నివిధాలా ప్రయత్నించాలి" అని ఆయన అన్నారు ఈ సమస్యపై ఇప్పుడేర్పడిన ఉద్రిక్తతను తగ్గించాలంటే అనుసరించవలసిన మార్గం ఇదొక్కటే అన్నారు

"సమీప, మధ్య ప్రాచ్యాల్లో సోవియటుకు ప్రత్యేక ప్రయోజనాలేవీలేవు అరబ్బు దేశాల్లో మేనిలోనూ సోవియటుకు గుత్తఅధికారాలుగాని, సౌకర్యాలుగానిలేవు అటువంటివి సంపాదించాలనే ఉద్దేశంకూడాలేదని" చెప్పి పెపిలోవ్ తన ప్రసంగాన్ని ముగించారు

పశ్చిమరాజ్యాల పథకం

సూయెజ్ కాలువపై అంతర్జాతీయ ఆధిపత్యంగురించి కాలువను అంతాలలో కూడిన పశ్చిమరాజ్యాల పథకాన్ని అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ నేటి సమావేశంలో ప్రతిపాదించారు

ఆ కాలువను అంతాలు ఇలా ఉన్నాయి

1 సూయెజ్ కాలువ వ్యవహారాల నిర్వహణ బాధ్యతఅంతా ఒక అంతర్జాతీయ సంస్థదేనాలి ఈ సంస్థను ఒడంబడికద్వారా ఏర్పరచాలి ఆ సంస్థ ఐ రా సి తో సంబంధాలు కలిగి ఉండాలి.

2 కాలువపై రాండిలో ఈజిప్టుకు న్యాయమైన హక్కులను ఇచ్చేందుకు తగిన ఏర్పాటు జరగాలి ఈజిప్టు దేశపు న్యాయమైన హక్కులనూ, సార్వభౌమాధికారాలనూ పూర్తిగా లెక్కలోకి తీసుకునే ఇది జరగాలి

3 కనుకటి సూయెజ్ కంపెనికి సరయమైన నష్ట పరిహారం చెల్లించాలి

4 కాలువపై రాండిలో ఈజిప్టు వాటాని గురించి గాని, వెనుకటి కంపెనికి నష్టపరిహారం విషయంలోగాని తగాదా ఏదైనావస్తే దాని కొక పరిష్కారసంఘం ద్వారా పరిష్కరించాలి అంతర్జాతీయన్యాయస్థానంతో సంఘాన్ని నియమిస్తుంది

కాలువను ఉపయోగించే దేశాలలో పేటి యడమా రాజకీయ పక్షపాతానికి అవకాశం లేనివిధంగా, అతి సమర్థతతో నౌకల రాకపోకలను నిర్వహించేందుకు తగినట్లుగానే అంతర్జాతీయ అధికారసంస్థ సభ్యత్వాన్ని నిర్ణయించడం జరుగుతుందని డల్లెస్ వివరించారు

ఈ కాలువను అంతాల పథకం ఈజిప్టు సార్వభౌమాధికారాలకు భంగం కలిగించదని ఆయన జాబించారు అయితే ఈ సందర్భంలో ఈజిప్టు అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలన్నారు సర్దుబాట్లకి అవకాశం ఉండేవిధంగానే పరిష్కారం కుదరాలన్నారు

సూయెజ్ కాలువలో నౌకల ప్రయాణ స్వేచ్ఛనుగురించి అన్ని దేశాలకూ విశ్వాసాన్ని తిరిగి కలుగచేయడానికి ఈపథకం ఒక్కటే సాధనమని సమర్థించుకున్నారు

ఇప్పుడేర్పడింది చాల ప్రమాదకర పరిస్థితి అనీ, సమస్యను నిష్పక్షపాతంగా పరిష్కరించకపోతే ప్రపంచంలో విశాలప్రాంతానికి జీవనాధారమయిన కాలువ సంక్షోభించగలదనీ, నిర్మాణాత్మకంగా పరిష్కరించుకొంటే ప్రపంచం అంతటికీ ముఖ్యంగా ఆసియా, యూరోప్ ప్రజలకు చాల మేలు కలుగుతుందనీ అన్నారు

సూయెజ్ కాలువలో అన్నిదేశాలకూ ప్రయాణ స్వేచ్ఛకు హామీ ఉంటుందని జాబర్ మొదట్లో అన్నదేదరీ, ప్రపంచ దేశాల విమర్శనలను గమనించిన తరువాతి ఇప్పుడు అమాటలంటున్నారనీ ఆయన అన్నారు "ఈజిప్టు ప్రభుత్వపు ఉద్దేశాలేదయినప్పటికీ, సూయెజ్ కాలువలో తమ నౌకలప్రయాణస్వేచ్ఛ ఇప్పుడు ఈజిప్టు దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడివున్నదని ప్రపంచరాజ్యాలు గుర్తిస్తున్నాయి"ని డల్లెస్ అన్నారు

ఏకీకరణమీదనైనా ఈజిప్టు కక్ష సాధించదలచుకుంటే అనేకవు కాలువకు అనేక విధాల ఇబ్బందులను కలిగించగలదని వాదించారు

"ఇది, అనేక దేశాల ఆర్థిక ఆయువుపట్టులలో వేధించగల ఒక ఖడ్గాన్ని ఈజిప్టు చేతికి అప్పగించడం లా అవుతుంది" అని అన్నారు

"కొన్ని దేశాలపట్ల తన వైఖరుల ప్రశస్తాన్ని ప్రస్తుత ఈజిప్టు ప్రభుత్వం దాచిపెట్టుకోవడం లేదు ఆ కారణం చేత ఆ దేశాలు మరింత ఆందోళన పడుతున్నాయి" అని అన్నారు.

సూయెజ్ కాలువ విషయమై అంతర్జాతీయ విశ్వాసం బాగా దెబ్బతిన్నదనీ, ఆ విశ్వాసాన్ని శాంతియుతంగానే తిరిగి నెలకొల్పే మార్గం ఉందో లేదో ఈ సమావేశం ఆలోచించాలనీ అన్నారు" అలాంటి మార్గం లేకపోతే చాలప్రమాదకరమయిన భవిష్యత్తును ఎదుర్కోవలసి వస్తుంది దానిని గురించి ఊహించడానికే సంకోచంగా వుందన్నారు

ఈ జిప్టు ప్రభుత్వం ఈ సమావేశంలో పాల్గొనకపోయి నప్పటికీ, తన తొలిచర్యలు పరిశీలించుకోవలసిన అవసరతను అది గుర్తించిందని, అది సంతోషకరమనీ అన్నారు

పెపిలోవ్, ఉల్లేఖనం ప్రసంగించిన తరువాత అబ్దుల్ గనీ మాట్లాడుతూ సూయెజ్ కాలువలో నౌకాయాన స్వేచ్ఛను 1888 వ సంవత్సరపు ఒడంబడికనే ఇప్పుడూ ప్రాతిపదికగా తీసుకోవచ్చు నన్నారు ప్రస్తుత ప్రపంచ పరిస్థితులనుబట్టి ఈ సమావేశ ప్రాతినిధ్యాన్ని పెంచాలన్నారు

సూయెజ్ కాలువలో నౌకాయాన స్వేచ్ఛను గురించి ఈజిప్టు ఇచ్చే హామీలను శంకించవలసిన పని లేదనీ, ఈజిప్టు విదేశాంగమంత్రి అబ్దుల్ ఫతా హామీలకు కొన్ని దేశాలు అభ్యంతరం ఏర్పాటు చేయడం కష్టమేమీ కాదన్నారు

స్వీడన్ విదేశాంగమంత్రి ఆర్టెక్ అండర్ మాట్లాడుతూ, సూయెజ్ కాలువను ఈజిప్టు జాతీయం చేయడం తెలివయిన పనికాదుగాని, అది అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధం ఏమీ కాదన్నారు ఈ సమావేశం డల్లెస్ పథకాన్ని ఆమోదించినట్లయితే దానికి విరుద్ధంగా అంగీకారాన్ని తెలియజేయలన్నారు

పోర్చుగీసు విదేశాంగమంత్రి నున్నా, డల్లెస్ పథకం అద్భుతంగా ఉందన్నారు

ఇటలీ విదేశాంగమంత్రి గెర్టోలో మార్టినో సూయెజ్ కాలువ ఇటలీకి ఎంతముఖ్యమో వివరించి, ఈసమావేశంలో పక్షపాతమైన పరిష్కారం జరగకలదని ఆశించారు

ఈసేటి మధ్యాహ్నం సమావేశం 75 నిమిషాలసేపే జరిగింది అనుకున్న దానికన్నా త్వరగా ముగిసింది

వరకట్నాల నిషేధం బిల్లు

సెలెక్టుకమిటీకి పంపాలని ప్రతిపాదన

కర్నూలు, ఆగస్టు 17

వరకట్నాలను నిషేధించే బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని కోరుతూ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేటి శాసనసభలో తీర్మానం ప్రతిపాదించారు ఈ ప్రతిపాదనను శాసనసభ ఆమోదించింది

సెలెక్టు కమిటీలో 15 మంది సభ్యులుంటారు ఒక నెలలోపల ఈ బిల్లు శాసనసభకు సంపబడుతుంది.

శ్రీ కాళేశ్వరరావుగారు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, అంత్రులు అభ్యుదయ భావాలు కలవారన్నారు వరకట్నాలను నిషేధించాలని కమ్యూనిస్టుపార్టీకి చెందిన మహిళలు బాగా ప్రచారం చేశారని, అందుకు వారిని అభినందిస్తున్నానని ఆయన అన్నారు (వి వి)

లోగడ నిర్ణయాన్ని మార్చుకోకూడదనే పట్టింపులేదు

బుడమేరు రిజర్వాయరు పథకం గురించి శాసనసభలో శ్రీ చంద్రమౌళి ప్రకటన

వరదప్రాంతాలవారిప్రత్యేకసమావేశ ఏర్పాటు

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 16

బుడమేరు రిజర్వాయరు నిర్మాణాన్ని రాజకీయ సమస్యగా గాక ప్రజల సమస్యగానే భావించుచున్నామనీ, లోగడ నిర్ణయాన్ని మార్చుకోకూడదనే పట్టింపు ప్రభుత్వానికి లేదనీ రెవెన్యూమంత్రి శ్రీ చంద్రమౌళిగారు నేడు శాసనసభలో ప్రకటించారు.

వరదల నష్టం గురించి నేడు శాసనసభలో జరిగిన చర్చకు సమాధానం యిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

వరదల నష్టాల అంచనాలు సరిగా లేవన్న విమర్శ గురించి చెబుతూ, ఈ విషయంలో అధికార, అనధికార అంచనాలన్నీ పూర్తామాద ఆధారపడినవేనని, ముంపుతీవ్రతే కాని అసలు జరిగిన నష్టమెంతో తేలదని శ్రీ చంద్రమౌళి అన్నారు

వరద బాధితులకు సహాయంగురించి చెబుతూ జాయింటు పట్టాదారులకు కూడా వారువారు చెల్లించే పన్నులను ఆధారంచేసుకొని తక్కావీ రుణాలను యివ్వాలని ఉత్తరువులు పంపించామన్నారు

కృష్ణాజిల్లాలో ఉచితంగా విత్తనాలు సరఫరాచేసే నిమిత్తం 25లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు

శాసనసభ సమావేశాలు ముగిసిన తరువాత వరద ప్రాంతాల శాసన సభ్యుల, అధికారుల, అనధికారులతో ఒక సమావేశం జరుపుతామని కూడా శ్రీ చంద్రమౌళి ప్రకటించారు

వరద నివారణ పథకాల పరిశోధన, వాటిని అమలుచేయడానికి ఒక ప్రత్యేకఇంజనీరింగ్ డివిజను ఏర్పర్చాలనిన భ్యు ఆ జే సిన సూచనను ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి తెలియజేస్తామన్నారు (ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పథకం హాజరు కాలేదు)

ఆహార ధాన్యాలకు రవాణా స్వేచ్ఛ

ప్రభుత్వ విధానాన్ని గురించి లోక్ సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 16

దేశానికి తూర్పు పశ్చిమాన్దులోవున్న రాష్ట్రాలను మినహాయించి తతిమ్మా దేశంలో ఒక రాష్ట్రాన్నుండి మరొక రాష్ట్రానికి స్వేచ్ఛగా ఆహార ధాన్యాలను రవాణా చేసుకోడానికి అవకాశం కల్పించాలని భారత ప్రభుత్వం భావించుకున్నదని నేడు లోక్ సభలో వ్యవసాయశాఖమంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్ తెలియజేశారు

ఆంధ్రకు 30 సబ్సిడీ తయారీ కేంద్రాలు

కర్నూలు, ఆగస్టు 16

ఆహార యోగ్యంగాని నూనెలలో సబ్సిడీ తయారు చేయడానికై అఖిల భారతఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఆంధ్రకు 30 కేంద్రాలను కేటాయించిందని పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఈసేటి ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

ఉత్పత్తిశక్తినిబట్టి ఈ కేంద్రాలు మూడు తరగతులుగా విభజింపబడతాయన్నారు సంవత్సరానికి 50 టన్నులు ఉత్పత్తిచేసే వాటిని 'ఏ' కేంద్రాలని, 30 టన్నులు ఉత్పత్తి చేసేవాటిని 'బి' కేంద్రాలని, 10 టన్నులు ఉత్పత్తి చేసేవాటిని 'సి' కేంద్రాలని పిలుస్తారన్నారు

ఆంధ్రకు 'ఏ' తరగతి కేంద్రాలు నాలుగు, 'బి' తరగతి కేంద్రాలు పది, 'సి' తరగతి కేంద్రాలు 16 కేటాయించారన్నారు

రాయదుర్గంలో ముడిఇనుము

కర్నూలు, ఆగస్టు 17

రాయదుర్గం తాలూకాలో "హేమ సైట్" అను ఒక రకమైన ముడిఇనుం అధికంగా లభ్యంకాగలదని పరిశ్రమల మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఈసేటి ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు (వి వి)

కౌలుదారీ బిల్లు

సెలెక్టు కమిటీకి పంపాలని శాసనసభ ఐక్య కాంగ్రెసు పార్టీ నిర్ణయం

కర్నూలు, ఆగస్టు 16

శాసనసభ ఐక్య కాంగ్రెసుపార్టీ నేడు సమావేశమై కౌలుదారీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని నిర్ణయించింది

ప్రథమశ్రేణికి చెందిన భూముల కౌలు రేటు విషయంలో సభ్యులలో ఎట్టి భేదాభిప్రాయం లేదు కాని మిగిలిన రకాల భూముల విషయంలో ఏకాభిప్రాయానికి రాలేకపోవడం వలన ఈ నిర్ణయానికి తచ్చారని తెలుస్తుంది. (వి వి)